ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 కుమరం భీం

మంగళవారం 1 ఆగస్టు 2017




చిరువ్యాపారులు డైలీ ఫైనాన్స్ నిర్వాహకుల వలలో చిక్కుకుని ఆర్థికంగా నిలువు దోపిడీకి గురవుతున్నారు. గిరిగిరి చిట్టీల రూపంలో ఈ దందా జిల్లాలో రోజు రోజుకూ విస్తరిస్తోంది. కొందరు వడ్డీ వ్యాపారులు ఆర్థిక అవసరాలు, బలహీనతలను ఆసరాగా చేసుకుని పిండుకుంటున్నారు. కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, కౌటాల, రెబ్బెన, కెరమెరి, వాంకిడి, జైనూర్ తదితర ప్రాంతాల్లో ఈ దందా జోరుగా కొనసాగుతోంది. అనధికార గణంకాల ప్రకారం సు మారు 500 మందికి పైగా ఈ తరహా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు అంచనా. బడ్డీకొట్టులు, తోపుడు బండ్లు, కూరగాయల దుకాణాలు, టీ కొట్లు, బార్బర్‌లు, లాండ్రీ షాపు నిర్వాహకులను లక్ష్యంగా చేసుకుని ఈ దందా నడిపిస్తున్నారు. స్వయం ఉపాధి, ముద్ర, తదితర పథకాలపై చిరువ్యాపారులకు అవగాహన లేకపోవడంతో తీవ్ర ఆర్థిక నష్టాల పాలవుతున్నారు. సంబంధిత అధికారులు ఈ దందాను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 6లో
(ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్)

చిరు వ్యాపారులకు..
'గిరిగిరి' వల

ఆంధ్రజ్యోతి ఫోకస్

- కోరలు చాస్తున్న డైలీ ఫైనాన్స్ భూతం
- ఆర్థికంగా నిలువు దోపిడీ
- బ్యాంకుల్లో లభించని రుణాలు
- స్వయం ఉపాధి, ముద్ర పథకాలపై అవగాహనా లోపం



'చిల్లర' దందా

మత సామరస్యానికి ప్రతీక

- సిర్పూర్(టి)లో నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు
- సయ్యద్ తాలిబ్ అలీషా బాబా దర్గా ముస్తాబు
- మూడురోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు

మధ్య పేజీల్లో - సిర్పూర్(టి)

కూలీని మింగిన ఇసుక దందా

- ట్రాక్టర్ కింద పడి యువకుడి దుర్మరణం

3లో - ఆసిఫాబాద్

ప్రజాఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

- జేసీ అశోక్‌కుమార్
- పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని తరలివచ్చిన గిరిజనులు

9లో - ఆసిఫాబాద్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జేసీ అశోక్‌కుమార్

ఒక్క(రి).... ఆలోచన



గుండాల గ్రామం



గ్రామంలో ఏర్పాటు చేసిన బొజ్జిరావు విగ్రహం

హరిత విప్లవం

- సోయం బొజ్జిరావు స్ఫూర్తి
- గుండాల గ్రామంలో గిరిజనుల ఆదర్శం
- భూసార సంరక్షణ.. నాపరాళ్లపైనే సాగు బాట

ఒక్క(రి) ఆలోచన తిర్యాణి మండలం గుండాల గ్రామస్థుల జీవితాలను మార్చేసింది. సోయం బొజ్జిరావు స్ఫూర్తితో గ్రామగిరిజనులు భూసార సంరక్షణలో విప్లవం సృష్టించి ఆదర్శంగా నిలిచారు. దట్టమైన అటవీ ప్రాంతం....పది కిలో మీటర్లు కాలినడకన వెళ్తే కానీ ఆ ఊరు కనిపించదు. కొన్ని కిలో మీటర్లు పరిచినట్లు నాపరాళ్లే దర్శనమిస్తాయి. అదే రాళ్లలో సాగుకు బాటలు వేశారు. దట్టమైన అటవీ ప్రాంతం, చుట్టూ గుట్టల మధ్య బాహ్యప్రపంచానికి దూరంగా బతుకుతున్న గుండాల గిరిజన గ్రామంపై ఆంధ్రజ్యోతి కథనం.... 9లో - తిర్యాణి

ఇంటర్వ్యూ
INTERVIEW

ఉపాధిహామీ కింద వైకుంఠదామాలు

- రాథోడ్ రాజేశ్వర్, గ్రామీణాభివృద్ధి అధికారి, ఆదిలాబాద్ జిల్లా



ఉట్నూర్ : ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వైకుంఠ దామాలు(శ్మశానాలు) నిర్మిస్తామని, ఇప్పటికే ఉన్నవాటిని అభివృద్ధి చేస్తామని ఆదిలాబాద్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రాథోడ్ రాజేశ్వర్ తెలిపారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్ర : శ్మశాన వాటికల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయా?

జ : ప్రభుత్వం వైకుంఠదామాల పేరిట శ్మశాన వాటికలను అభివృద్ధి చేస్తున్నది. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలోని 30 గ్రామాల్లో వైకుంఠదామాల కోసం నిధులు మంజూరు చేసింది. ఒక్కోదానిని రూ. 10.50 లక్షల ఉపాధి నిధులతో నిర్మించబోతున్నాం. ఉట్నూర్ మండలంలో ఉట్నూర్, లక్కారం, నాగాపూర్‌లో వైకుంఠదామాల కోసం స్థలాలు గుర్తించాం.

ప్ర : జిల్లాలో ఎంత మంది ఉపాధి కూలీలు ఉన్నారు ? బ్యాంకు ఖాతాలతో ఆధార్ అనుసంధానం పూర్తయిందా?

జ : జిల్లాలో 3.25 లక్షల మంది ఉపాధి కూలీలున్నారు. కూలీలందరి ఖాతాలను ఆధార్‌తో అనుసంధానించే ప్రక్రియ జరుగుతున్నది. ఇది పూర్తయితే సొమ్మును నేరుగా కూలీల ఖాతాల్లో జమచేస్తాం.

ప్ర : ఉపాధి కూలి చెల్లింపుల్లో ఇబ్బందులు తొలగిపోయాయా?

జ : పెద్దనోట్లు రద్దు సమయంలో కొంత ఇబ్బంది జరిగింది. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందీ లేదు. రూ.4.91 కోట్ల నిధులు చెల్లింపులకు సిద్ధంగా ఉన్నాయి. గత గురువారం ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా రూ.45 లక్షలు పంపిణీ చేశాం.

ప్ర : పాఠశాలల్లో వంటగదులు, మరుగుదొడ్ల నిర్మాణం ఎక్కడిదాకా వచ్చింది?

జ : ఉపాధి హామీ పథకం కింద పాఠశాలల్లో 297 వంట గదులు, వంద మరుగుదొడ్లు నిర్మించనున్నాం. ఒక్కో మరుగుదొడ్డికి రూ.2.10 లక్షలు, ఒక్కో వంట గదికి (మొదటి రకం) రూ.2 లక్షలు, రెండోరకపు వంట గదులను రూ.2.5 లక్షలతో నిర్మిస్తున్నాం. ఒకోక్కదానికి మొదటి రకానికి రెండు లక్షలు, రెండవ రకానికి 2.50 లక్షలతో చేపట్టడం జరుగుతుంది.

ప్ర : జిల్లా వ్యాప్తంగా ఎన్ని పశువుల పాకలు నిర్మించనున్నారు ?

జ : జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 20 చొప్పున పశువుల పాకలు మంజూరు చేస్తున్నాం. ఒక్కో పాకకు రూ.51 వేలు చెల్లిస్తున్నాం.

'అక్షరాలా' అరవై రోజులు!

- నేటి నుంచి పాఠశాలల్లో అభ్యసనాభివృద్ధి కార్యక్రమం
- ఒకటి మొదలు తొమ్మిదోతరగతి విద్యార్థులకు బేసిక్స్‌పై అవగాహన
- అక్షరాల నుంచి లెక్కల వరకు ప్రత్యేక బోధన
- ఎస్సీఈఆర్టీ కార్యచరణ ప్రణాళిక
- రెండు నెలల్లో పేపర్ చదివే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం



ప్రధానోపాధ్యాయులకు శిక్షణ(ఫైల్)

మంచిర్యాల టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రాథమిక అంశాలపై కనీస అవగాహన కల్పించే లక్ష్యంతో 'స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యూకేషన్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్ (ఎస్సీఈఆర్టీ)' రూపొందించిన ప్రణాళిక నేటి నుంచి అమల్లోకి రానున్నది. ఇందులో భాగంగా ఆగస్టు 1వ తేదీ నుంచి ఒకటి మొదలు తొమ్మిదో తరగతి విద్యార్థులకు అభ్యసనాభివృద్ధి కార్యక్రమం పేరుతో పూర్వపుస్థాయిలో శిక్షణ ఇవ్వనుంది. తెలుగు, ఆంగ్లం, గణితంపై ప్రాథమిక స్థాయిలో అన్ని అంశాలను నేర్పించనున్నారు. అ, ఆలు మొదలు కొని చిన్న చిన్న ఆంగ్ల పదాలు, కూడికలు, తీసివేతలు, గుణకారం, భాగహారం నేర్పించడంతోపాటు 60 రోజుల్లో దిన పత్రికలు చదవగలిగే స్థాయికి విద్యార్థులను తీసుకెళ్లాలనే లక్ష్యంతో అధికారులు ముందుకెళ్తున్నారు. ఇందుకు సంబంధించి గత నెల 4 నుంచి 7వ తేదీ వరకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వగా 19న జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్‌లకు ట్రైనింగ్ తరగతులు నిర్వహించారు. 25 నుంచి 28వ తేదీ వరకు స్కూల్ కాంప్లెక్స్‌లలోని ఉపాధ్యాయులందరికీ అభ్యసనాభివృద్ధి కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం కోసం విద్యాశాఖ ప్రత్యేకంగా రోజువారీ తరగతుల చార్ట్‌ను తయారుచేసి, ఉపాధ్యాయులకు అందజేసింది. గణితంలో రాత లెక్కలతోపాటు భిన్నాలు, కొలతలు, రేఖాగణితానికి చెందిన కనీస సామర్థ్యాల గురించి బోధించాల్సి ఉంటుంది. తెలుగులో చిన్న వ్యాసాల ఆధారంగా సంభాషణలు, కథలను రాయగలగడం, ధారాళంగా చదవడం నేర్పించాల్సి ఉంటుంది.

● పాఠ్యపుస్తకాలకు అదనంగా...

వివిధ తరగతుల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల బోధనతోపాటు అదనంగా ఈ ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. నేటి విద్యార్థులకు 9వ తరగతి పూర్తి చేసినా కనీసం తెలుగులో రాయడం, చదవడం రాని పరిస్థితులు నెలకొన్నాయి. ఆంగ్లంలో అయితే పరిస్థితి మరీ దారుణంగా ఉంది. పెద్ద, చిన్న అక్షరాలకు కూడా తేడా తెలియని విద్యార్థులు ప్రస్తుతం తారసపడుతున్నారు. అలాగే చిన్న చిన్న లెక్కలు కూడా రాక కిరాణ దుకాణాలు, కూరగాయల మార్కెట్లో కొనుగోళ్లు చేయలేపోతున్నారు. దీనిని అధిగమించేందుకు రాష్ట్ర విద్యాశాఖ అభ్యసనాభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి రోజూ ఉదయం నాలుగు పీరియడ్లు పాఠ్యాంశాలు బోధిస్తుండగా మధ్యాహ్నం నాలుగు పీరియడ్లు అభ్యసనాభివృద్ధిపై శిక్షణ ఇవ్వనున్నారు. 60 రోజుల వరకు ప్రత్యేక తరగతులు కొనసాగిస్తారు. ఈ కార్యక్రమంలో పదోతరగతి విద్యార్థులను మినహాయించారు.

● పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు...

ప్రత్యేక శిక్షణ తరగతులను పర్యవేక్షించేందుకు జిల్లాలవారీగా జిల్లా విద్యాశాఖ అధికారి నేతృత్వంలో రిసోర్స్ పర్సన్‌లు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులను బృందాలుగా నియమించారు. వారి దైనందిన కార్యక్రమాలతోపాటు అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఆ సమయంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవసరమైన సూచనలు, సలహాలను ఈ బృందాలు అందజేస్తుంటాయి. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు వారి నైపుణ్యం పరిక్షేందుకు మధ్య మధ్యలో పరీక్షలు నిర్వహిస్తారు. చివరగా 60 రోజుల శిక్షణ పూర్తికాగానే తుదిపరీక్ష నిర్వహించి విద్యార్థుల అభివృద్ధిని సంబంధిత రిసోర్స్ పర్సన్‌లు ఎస్సీఈఆర్టీకి పంపించాల్సి ఉంటుంది. అభ్యసనాభివృద్ధి కార్యక్రమం నిర్వహించేందుకు పాఠశాలలకు అవసరమైన సామాగ్రిని విద్యాశాఖ పంపిణీ చేసింది. స్నేహబాల కార్డులు, వర్ణమాల, గుణింతాలు, పదజాల పట్టికలు, ఎక్కాల పుస్తకాలు, సంఖ్యాకార్డులను అందజేశారు.

● సిలబస్‌కు ఆటంకం...

అభ్యసనాభివృద్ధి కార్యక్రమం వల్ల పెద్ద తరగతుల సిలబస్‌కు ఆటంకం కలిగే అవకాశాలున్నట్లు పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. కేవలం ఉదయం నాలుగు పీరియడ్లు బోధిస్తే నిర్ణీత సిలబస్ పూర్తికాదనేది వారి అభిప్రాయం. విద్యార్థులకు ప్రాథమిక స్థాయినుంచి అవగాహన కల్పించడం అవసరమే అయినప్పటికీ సిలబస్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నారు.

తప్పనిసరిగా నిర్వహించాలి

- డి. రాజేశంగౌడ్, స్టేట్ రిసోర్స్ పర్సన్, జిల్లా నోడల్ అధికారి



శిక్షణ పొందిన విధంగా ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలి. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం విద్యార్థుల స్థాయిని ఎప్పటికప్పుడు పరీక్షించి రిపోర్టును విధిగా అందజేయాలి. విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఉంది. వారానికి ఒకసారి ప్రధానోపాధ్యాయుడు పిల్లల ప్రగతిని తెలుసుకోవాలి. ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించాలి.

ఆధ్యాత్మికం

స్వామిని స్మరిస్తూ ఆలయంలో ప్రదక్షిణ చేయాలి

- గంగారపు వంశీకృష్ణ శర్మ, నస్పూర్ కాలనీ



నస్పూర్ : ఆలయంలో దైవ దర్శనానికి వెళ్ళాలనుకున్నప్పుడు స్వామి వారిని స్మరిస్తూ ముందుగా ప్రదక్షిణలు చేపట్టాలి. ఈ సమయంలో తొందర పడవద్దు. ఏ ఆలయానికి వెళ్ళినా దర్శనానికి ముందుగా 11, 21, 108 ప్రదక్షిణలు భక్తులు చేస్తారు. ప్రదక్షిణలో "ప్ర" అనే అక్షరం పాపాలను నాశనం, "ద" అనగా కోరికలు తీర్చుమని, "క్షి" అన్న అక్షరం మరు జన్మలో మంచి జన్మ ఇవ్వమని "ణ" అనగా అజ్ఞానం పారద్రోలి ఆత్మజ్ఞానం ఇవ్వమని గుడిలో భగవంతుడి చుట్టూ తిరిగే చుట్టూ "ప్రదక్షిణం" కు అర్థం. అదే నవ గ్రహాల చుట్టూ తొమ్మిది ప్రదక్షిణలు చేస్తారు. మనస్సును ప్రశాంత పరిచి స్వామిని మనస్సులో ధ్యానిస్తూ మంత్రం, అష్టోత్తరం, ఇవీ రాని వారు స్వామి నామ జపం చేస్తూ ప్రదక్షిణలు చేయాలి. స్వామి వారి నామ జపం చేస్తూ భక్తితో దైవం చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. ప్రదక్షిణలు చేస్తున్న సమయంలో మౌనంగా స్వామిని స్మరించాలి. ఆలయంలోని గర్భగుడిలో దేవత విగ్రహం ఉంటుంది. ప్రతి నిత్యం పురోహితులు జరిపే అర్చనలలోని మంత్రాల ద్వారా ఆ మంత్రాలలో ఉండేశక్తిని విగ్రహం కిందనున్న యంత్రం ఆ శక్తిని గ్రహించి ఆ శక్తి ద్వారా మన కోర్కెలను తీరుస్తుంది. దైవదర్శనానికి వెళ్ళినప్పుడు మన మది నిండా భగవంతుడి రూపమే నింపి నిధానంగా ప్రదక్షిణలు చేసి స్వామి కృపకు పాత్రులు కావాలి. ఎక్కువ ప్రదక్షిణలు చేసినట్లతే స్వామి వారు కరిణించి కోర్కెలను తీర్చుతాడని భక్తుల విశ్వాసం.

Employee Voice

ఉద్యోగి వాయిస్

ఉద్యోగోన్నతులు కల్పించాలి

- ఎం.శ్రీనివాస్, టీటీయూ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి



మందమర్రి : ఉమ్మడి సర్వీస్ రూల్స్‌లో భాగంగా వెంటేనే ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ పూర్తిచేసి, ఉద్యోగోన్నతులు కల్పించాలి. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి బదిలీలు లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాల ఏర్పాటు నేపథ్యంలో భార్యాభర్తలు వేర్వేరు జిల్లాల్లో పనిచేసే పరిస్థితులు నెలకొన్నాయి. ఉమ్మడి జిల్లా బదిలీలు, సాధారణ బదిలీలు చేపట్టిన తర్వాతే ఉద్యోగోన్నతులు కల్పిస్తే ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుంది. బదిలీలు చేపట్టకుండా ఉద్యోగోన్నతులు కల్పిస్తే పట్టణాల్లో పనిచేసేవారు పట్టణాల్లోనే, గ్రామాల్లో పనిచేసేవారు గ్రామాల్లోనే ఉంటారు. దీని వల్ల ఎన్నో సంవత్సరాలుగా మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న వారికి నష్టం జరుగుతుంది. ఉద్యోగ విరమణకు దగ్గర ఉన్న ఉపాధ్యాయుల్లో నిరాశానిస్పృహలు అలుముకుంటాయి. ఇదే విషయాన్ని మా ఉపాధ్యాయ సంఘానికి, జిల్లా విద్యాధికారికి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి విన్నవిస్తున్నాం.

కూలీని మింగిన ఇసుక దందా

● ట్రాక్టర్ కింద పడి యువకుడి దుర్మరణం



మృతి చెందిన వాజీద్

ఆసిఫాబాద్ : ఇసుక అక్రమ దందా ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. కుమరం భీం జిల్లా ఆసిఫాబాద్ సమీపం గుండివాగులో సోమవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ కింద పడి ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన వాజీద్(20) అనే కూలీ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. బంధువులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన వాజీద్ దినసరి కూలీపై గుండివాగులో ఇసుక లోడింగ్ పనిచేసే వాడు. రోజులాగే సోమవారం ఉదయం కూలీకి వెళ్లిన వాజీద్ లోడింగ్‌కు ఇంకా సమయం ఉండడంతో ఖాళీగా ఉన్న ఓ ట్రాక్టర్ కింద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఇది గమనించని డ్రైవర్ ట్రాక్టర్‌ను వెనక్కి తీయడంతో నిద్రిస్తున్న వాజీద్ పైనుంచి ట్రాక్టర్ వెళ్లి అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా వాజీద్ తండ్రి యాకూబ్‌కు కొద్ది కాలం క్రితం పక్షవాతం సోకడంతో అతని కుటుంబమంతా వాజీద్‌పైనే ఆధార పడి ఉంది. చేతికంది వచ్చిన కొడుకు తిరిగి రాని లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. సంఘటనకు కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ పారిపోయాడు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఈ ట్రాక్టర్ గుండి గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధిగా భావిస్తున్నారు. స్థానిక ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కాగా సాయంత్రం బాధత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి బంధువులు హైదరాబాద్- నాగ్‌పూర్ అంతర్రాష్ట్ర రహదారిపై అంబేద్కర్ చౌక్ వద్ద ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎస్‌హెచ్‌ఓ సతీష్‌కుమార్ అక్కడికి చేరుకుని మృతుడి బంధువులకు నచ్చజెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

'అమలుకు నోచుకోని టీఆర్ఎస్ హామీలు'

ఆసిఫాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తోందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుగౌడ్ అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ పాలనలో గడిచిన మూడేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి రోజు రోజుకు పెరిగి పోతున్నదని చెప్పారు. ఆసిఫాబాద్, రెబ్బెన మండలాల్లో టీఆర్ఎస్ నాయకులే ఇసుక అక్రమ దందాలను చేపడుతున్నారని అన్నారు. దీనికి రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతున్నారని తెలిపారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పనుల్లో భారీగా అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. వీటిని ప్రజలు గమనిస్తున్నారని, భవిష్యత్తులో ప్రజలే వారికి గుణపాఠం చెబుతారని తెలిపారు. సమావేశంలో పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కాండ్రె విశాల్, జిల్లా కార్యదర్శి సుదర్శణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోటర్ సైకిల్ ఢీకొని ఒకరి మృతి

బెల్లంపల్లి టౌన్ : పట్టణంలోని రెండవ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల గంగారాంనగర్, గాంధీనగర్,ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రి మోటర్ సైకిల్ ఢీ కొని ఒకరు మృతి చెందాడు. 2వ టౌన్ ఎస్‌హెచ్‌ఓ సురేష్ కథనం ప్రకారం... గంగారాంనగర్‌కు చెందిన గుంపుల ఓదెలు (40) అనే వ్యక్తి గంగరాంనగర్ నుంచి రోడ్డుపై ఆదివారం రాత్రి 9:30గంటల ప్రాంతంలో నడుచుకుంటూ వెళ్తున్నాడు. గాంధీనగర్‌కు చెందిన ఎం శ్రావణ్ అనే వ్యక్తి అతివేగంతో మోటర్ సైకిల్ (ఏపీ1ఏం 4119)పై వచ్చి ఢీకొనడంతో ఓదెలు తలకు తీవ్ర గాయడం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా తన భర్తను పొట్టన పెట్టుకున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మృతుడి భార్య మల్లేశ్వరి, కొడుకు సాయి, మల్లేశ్వరి తల్లిదండ్రులు కోటపర్తి లక్ష్మి, పోశం శ్రావణ్ ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. రెండు గంటల పాటు వారు మృత దేహంతో ఆందోళన చేపట్టారు. అనంతరం స్థానికులు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.



గుంపుల ఓదెలు మృతదేహం

కార్మికుల హక్కుల సాధనకు పోరాడుతాం

● బీఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి రావి శంకర్



మాట్లాడుతున్న బీఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి శంకర్

కాగజ్‌నగర్: భవన నిర్మాణ కార్మికుల సంఘం హక్కుల సాధనకు పోరాడుతామని బీఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి రావి శంకర్ అన్నారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలో భవన నిర్మాణ కార్మికుల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధన కోసం దశల వారిగా పోరాటం చేస్తున్నామన్నారు. ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు పక్కా ఇళ్లు కట్టించాలని అన్నారు. కార్మికుల పిల్లలకు ప్రత్యేకంగా స్కాలర్ షిప్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పని ముట్ల కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లోల భట్టాచార్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గతంలో పలుమార్లు అధికారులకు కూడా వినతి పత్రాలు కూడా ఇచ్చినట్టు తెలిపారు. ఇంత వరకు ఎలాంటి స్పందన రాలేదన్నారు. త్వరలోనే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మి సంఘం నాయకులు అన్నం రాజన్న, నానాజీ, పెంటు, మల్లేష్, బీజేపీ నాయకులు జిలుకర పోచయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఆగా పట్టణంలో భవన నిర్మాణ కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక బీఎంఎస్ కార్యాలయం నుంచి ప్రారంభమై పట్టణ పలు వీధుల గుండా సాగింది. అనంతరం స్థానిక సహాయ కార్మిక శాఖ అధికారికి పలుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమాల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, సభ్యులు, కార్మికులు, బీఎంఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

గోడ ప్రతుల విడుదల

రెబ్బెన : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సేవ్ ఇండియా , చేంజ్ ఇండియా పేరిట గోడ ప్రతులను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవీందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా , ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనపై పట్టించుకోవడం లేదన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అమలు చేయాలని సంక్షేమ వసతి గృహాలలో సౌకర్యాలు మెరుగు పరచాల్సిందిగా డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా కామన్ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. వీటి సాధనకు పోరాడుతామని చెప్పారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి సాయికిరణ్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు

చోరీలకు పాల్పడుతున్న ఒకరి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగేందర్ గౌడ్

కాగజ్‌నగర్: పలు చోట్ల చోరీలకు పాల్పడిన ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ నాగేందర్‌గౌడ్ తెలిపారు. రామగుండంకు చెందిన కొయ్యడ పోశం పలు దొంగతనాలు, దోపిడీ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని చెప్పారు. కాగా కొన్ని సంవత్సరాలుగా తప్పించుకొని తిరుగుతున్నట్టు తెలిపారు. కాగజ్‌నగర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టుకుని విచారించటంతో గతంలో చేసిన నేరాలను ఒప్పుకున్నట్టు చెప్పారు. ఈ మేరకు తహసిల్దార్ రాంమోహన్ రావు ఎదుట బైండోవర్ చేసినట్టు సీఐ పేర్కొన్నారు.

రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సునీల్‌రావు



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సునీల్‌రావు

సిర్పూర్(టి): ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 20 వరకు నిర్వహించే రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీపై ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సునీల్‌రావు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రుబెల్లా వ్యాక్సిన్‌పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుబెల్లా వ్యాక్సిన్‌ను తొమ్మిది నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు వేయనున్నామని చెప్పారు. విద్యార్థులు జ్వరంతో గానీ, ఇతర ఏ కారణాలతో బాధపడుతున్నట్లయితే వారికి రెండో విడతలో వేయాలన్నారు. ఈ వ్యాక్సిన్ వేయడం ద్వారా భవిష్యత్‌లో ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. నెల రోజుల పాటు నిర్వహించే రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వైద్యులు వివేక్ పరదేశి, పీహెచ్‌సీ వైద్యురాలు విద్యావతి, ఆరోగ్య సిబ్బంది రవిదాస్, నాగమణి, నర్సయ్య, రాజమౌళి, ఏఎన్ఎంలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ దురుసుగా ప్రవర్తించాడని కూరగాయల వ్యాపారుల ఆందోళన

బెల్లంపల్లి టౌన్ : పట్టణంలోని కూరగాయల వ్యాపారులు 1వ టౌన్‌కు చెందిన కానిస్టేబుల్ సమస్యపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లితే దురుసుగా ప్రవర్తించాడని పేర్కొంటూ కాంటా చౌరస్తాపై బైఠాయించి ఆందోళనకు దిగారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా తాము కూరగాయలు అమ్ముకుంటూ పొట్ట పోసుకుంటున్నామని చెప్పారు. అయితే స్థానికేతరులు రోడ్లపై కూరగాయలు అమ్మకోవడంతో వ్యాపారులకు నష్టం వాటిల్లు తుందని అన్నాఉ. ఈ విషయమై తాము పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు. ఈ విషయమై పోలీసులు తమను స్టేషన్‌కు పిలిపించారని అన్నారు. దీంతో సమస్యను చెప్పుకునేందుకు వెళ్ల గా కానిస్టేబుల్ తమపై దురుసుగా ప్రవర్తించాడని తెలి పారు. అతనిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై గంగరాజగౌడ్ అక్కడికి చేరుకొని నచ్చజెప్పారు. దీంతో వారు ఆందోళన విరమించారు.



రహదారిపై ఆందోళన చేస్తున్న కూరగాయల వ్యాపారులు

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

కాగజ్‌నగర్	9666395085	బెజ్జూరు	9440346914
కాగజ్‌నగర్ టౌన్	7989304350	చింతలమానేపల్లి	8374310141
కాగజ్‌నగర్ రూరల్	9985444423	కౌటాల	9440211194
సిర్పూర్(టి)	9985539180		

తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే



వినతి పత్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

కాగజ్‌నగర్ టౌన్: పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ రాంమోహన్ రావు మాట్లాడుతూ సమస్యలను దశల వారిగా పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ రాంలాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. భూ సమస్యలు, ఇతరాత్ర సమస్యలపై పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాగజ్‌నగర్‌లో కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

కాగజ్‌నగర్: పట్టణంలో థెరిసా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీచౌరస్తాలో సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గులాం రబ్బానీ, ఎం.డి. ఖయ్యూం మాట్లాడుతూ ముఖ్యమంత్రి దివ్యాంగుల సబ్సిడీ రుణాల్లో 80 శాతం మాఫీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ నిర్ణయంతో ఎంతో మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో సభ్యులు మనోహర్, రాజన్న, ఖయ్యూం, ఎం.ప్రవీణ, ఎస్‌కె నయీం, శారద తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో రెవెన్యూ సిబ్బంది నిరసన

బెజ్జూరు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న వీఆర్వోలు సోమవారం నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లాలో వీఆర్వోపై జాయింట్ కలెక్టర్ దాడి చేయడంపై నిరసన వ్యక్తం చేశారు. ఓ ఉన్నతాధికారి హోదాలో పని చేస్తున్న వ్యక్తి వీఆర్వోపై దాడి చేయడం హేయమైన చర్య అని ఖండించారు. అనంతరం తహసీల్దార్ రఘునాథ్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతి

కాగజ్‌నగర్: మహబూబ్‌నగర్ జిల్లా ధర్మాపుర్ గ్రామ వీఆర్ఓపై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం తెలంగాణ గ్రామ రెవన్యూ అధికారుల సంక్షేమ సంఘం నాయకులు కాగజ్‌నగర్ ఆర్డీవో రమేష్‌బాబు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దోని బాపు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా ధర్మాపుర్ వీఆర్ఓ విధి నిర్వహణలో ఉండగా జేసీ అకారణంగా నానా దుర్భాషలాడారని, ఈ విషయంలో రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సంఘటనలో బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుభాన్, సలహాదరుడు పి.సత్యనారాయణగౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్.సులోచన, జిల్లా కార్యదర్శి అంకులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



దర్గా వద్ద ఏర్పాటు చేసిన షామియానాలు

సిర్పూర్(టి): మండల కేంద్రంలో సయ్యద్ తాలిబ్‌అలీషా బాబా దర్గా వద్ద మంగళవారం నుంచి నిర్వహించే ఉర్సు ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రత్యేకంగా భక్తుల సౌకర్యార్థం షామియానాలు, రక్షిత మంచినీటి సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సమస్యలపై పట్టింపేదీ

● అధికారుల తీరుపై కౌన్సిలర్ల ఆగ్రహం ● రసాభాసగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సీపీ విద్యావతి

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణంలో రాత్రి వేళల్లో లైట్లు వెలుగడం లేదు. పారిశుద్యం పనులు సక్రమంగా చేపట్టడడం లేదు. అన్ని సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. ఇలాంటి వారిని వెంటనే సరెండర్ చేయాలని మున్సిపల్ పాలక వర్గ సభ్యులు తీర్మానించారు. సోమవారం మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ సీపీ విద్యావతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఎజెండా కాపీలను చదివి విన్పించారు. కాగజ్‌నగర్ పట్టణానికి ఇతర ప్రధాన కూడళ్ల వద్దనే విద్యుత్ దీపాలు వెలుగడం లేదు. ఎలాంటి చర్యలు చేపడుతున్నారు. నిధులున్నా కూడా ఎందుకు పట్టించుకోవటం లేదని కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్‌రావు, సిందం శ్రీనివాస్, గిరిష్‌కుమార్ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా కమిషనర్ తిరుపతి కల్పించుకొని పట్టణానికి ఎల్ఈడీ బల్బులు వస్తున్నాయని, త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు. కాగా మూడు నెలలగా ఇదే సమాధానం ఇస్తున్నారని ఎల్ఈడీ బల్బులు వచ్చినప్పుడు చూసుకుందాం కాని ప్రస్తుతం అత్యవసరమున్న నేపథ్యంలో తాత్కాలికంగా సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్లు పట్టుబట్టారు. అలాగే పారిశుధ్యం పేరుకుపోతున్నా పట్టించుకోవడం లేదని కౌన్సిలర్లు దేశ్‌ముఖ్ శ్రీనివాస్, దెబ్బటి రూప, కొణికిమల్ల యమున, విజయ్‌యాదవ్ సభా దృష్టికి తెచ్చారు. అధికారులకు చెప్పిన కూడా పట్టింపు లేదని, అలాంటప్పుడు పలు తీర్మానాలు చేసేటప్పుడు తమ సంతకాలు ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పనిచేయని అధికారులను వెంటనే సరెండర్ చేయాలని పాలక వర్గ కౌన్సిలర్లు తీర్మానించారు. పట్టణంలో అత్యవసరంగా ఉన్న సమస్యలను పక్షం రోజుల్లో పరిష్కరించాలని, లేని పక్షంలో మళ్లీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి అధికారులపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. తాగునీరు కలుషితంగా వస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తాగునీటి బాటిళ్ల షాంపిల్‌ను సభలో కౌన్సిలర్లు చూపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సీపీ విద్యావతి మాట్లాడుతూ నిధుల లేమితో బ్లీచింగ్, తదితర కార్యక్రమాలు చేపట్టడంలో ఆలస్యం జరిగిందన్నారు. త్వరలోనే ఈసమస్యను పరిష్కరించేందుకు పూర్తి చర్యలు తీసుకుంటామన్నారు. కౌన్సిలర్లు విద్యావతి, కొణికిమల్ల యమున, పంబాల సుజాత, వసీమున్నీసాతో పాటు పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ నీటి సరఫరా విషయం లో పూర్తిగా అంతరాయం కలుగుతోందని, వారంలో మూడు రోజుల పాటు నీటి సరఫరా ఉండటం లేదని తెలిపారు. అలాంటప్పుడు బిల్లులు వసూళ్ల విషయంలో ఎలా ఒత్తిడి తెస్తున్నారని అధికారులను నిలదీశారు. నీటి సరఫరా సక్రమంగా చేపడితే తప్పా బిల్లుల వసూళ్లకు వెళ్ల వద్దని ఖరాఖండిగా తేల్చి చెప్పారు. కౌన్సిలర్లు బాల్కశ్యాం, జానీమియా, సిందం శ్రీనివాస్‌లు మాట్లాడుతూ అత్యవసరమున్న సమస్యలను కూడా పట్టించుకోక పోతే అధికారులు కార్యాలయంలో ఉండీ ఏం లాభమని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సీపీ విద్యావతి మాట్లాడుతూ సమస్యలను దశల వారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ అంశాలపై చర్చ కొనసాగింది. సమావేశంలో ఆర్ఓ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

'రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం'

కాగజ్‌నగర్ రూరల్:కాగజ్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయమని డీటీఓ శ్యాంనాయక్ అన్నారు. సోమవారం బంధం వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గర్భిణిలతో పాటు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ఎంతో మంది అభాగ్యులకు దాతలు ఇచ్చే రక్తం ఉపయోగపడుతుందని చెప్పారు. రక్తదానం చేయడం వల్ల శరీరం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందని సూచించారు. అనంతరం బంధం వెల్ఫేర్ సోసైటీ వ్యవస్థాపకుడు అమ్మ శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ పత్రికల్లో, టివీల్లో రక్తం అవసరమని ఎంతో మంది సందేశాన్ని పంపడం చూసి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తదాతల చిరునామా నమోదు చేస్తున్నామని, అత్యవసర పరిస్థితులు ఉన్న వారు తమను సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో సం స్థ ప్రతినిధులు ఆవుల రాజు, శ్రీనివాస్, గణేష్, శేఖర్, కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ సువర్ధన్, జడ్పీటీసీ అజ్మీర రాంనాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి విద్యావతి, ప్రముఖ న్యాయవాది తుమ్మ రమేష్, బీజేపీ నాయకులు విజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గోవుల సంరక్షణకు పాటుపడాలి

● హిందూ వాహిని జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్

బెజ్జూరు : గోవుల సంరక్షణకు పాటుపడాలని హిందూ వాహిని జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని రంగనాయక ఆల య ప్రాంగణంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో గోమాతలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో గోమాత ను దేవతగా భావించి మొక్కులు తీర్చుకుంటారని అ న్నారు. అలాంటి గోవులను కబేళాలకు విక్రయిస్తుం డడం సరికాదని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిల్లా ల సుధాకర్‌గౌడ్, ఆర్ఎస్ఎస్ కార్యవర్గ సభ్యుడు కోట వెంకన్న, గౌడ సంఘం జిల్లా కన్వీనర్ కోంద్ర జగ్గాగౌడ్, మాజీ సర్పంచ్ రాచకొండ చంద్రశేఖర్, రంగనాయక ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్యాంసుందర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు తిరుపతి, తెలంగాణ జాగృతి తాలూకా కన్వీనర్ వెంకటేష్, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గోవుకు పూజలు నిర్వహిస్తున్న హిందూ వాహిని సభ్యులు

పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

సిర్పూర్(యూ): ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి ఆమోదింపచేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పా టు చేసిన సమావేశంలో టీఆర్ఎస్ నాయకుడు ఆత్రం భగవంతరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని చెప్పారు. కేంద్రం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కో ష్షన్ సభ్యుడు ఖలీల్, ఎమ్మార్పీఎస్ నాయకులు శంకర్, సంజీవ్, ఆంధ్రయ్య, కబీర్‌దాస్, భీమన్న, వెంకటేష్, రాజశేఖర్, పోచం, సోము, బాలాజీ, కిరణ్ పాల్గొన్నారు.

బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

కెరమెరి:బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఎస్సై సత్యనారాయణ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్, గోయగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకతాయిలు వేధింపులకు గురి చేసినట్లయితే షీ టీంలకు, పోలీసుస్టేషన్‌లో గానీ, ఫోన్ ద్వారా కానీ ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్‌బాబు, మహిళా పోలీసు అధికారిణి వాణి శ్రీ పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా

- ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన
- 320 మంది విద్యార్థులు చేరిక
- నాణ్యమైన విద్యను అందించేందుకు అధికారుల చర్యలు



పాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్న విద్యార్థులు

మారుమూల గ్రామల్లోని విద్యార్థులకు ఇంగ్లీష్ విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు పాఠశాలలను ఏర్పాటు చేసింది. గత ఏడాది లింగాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాఠశాలలో ఉత్తమ ఫలితాలు రావడంతో ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగింది. వీరికి నాణ్యమైన విద్యను అందించేందుకు అధికారులు సైతం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

లింగాపూర్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రైవేటుకు దీటుగా బోధన కొనసాగుతోంది. గత ఏడాది మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ప్రారంభించారు. ఈ విషయంపై అధి కారులు ముమ్మరంగా ప్రచారం చేపట్టడంతో మొదటి సంవత్సరం 210 మంది విద్యార్థులతో తరగతులు ప్రారంభించారు. పాఠశాలలో మంచి ఫలితాలు రావడంతో పాటు తమ పిల్లలు ఇంగ్లీష్ మాట్లాడడం చూసి ఈ సంవత్సరం అదనంగా 110 మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులు చేర్పించారు. మండలం కేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాలైన లొద్దిగూడ, మామిడిపల్లి, చోర్‌పల్లి, వంజరిగూడ, కొత్తపల్లి గ్రామాల నుంచి తమ పిల్లలను ఆటోలలో పాఠశాలలకు పంపిస్తున్నారు. మొత్తంగా మండల కేంద్రంలో ఉన్న ఏకైక ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఇదే కావడంతో అధికంగా పిల్లలు వస్తున్నారు. అలాగే ఉపాధ్యాయులు సైతం వారికి నాణ్యమైన విద్యను అందించేందుకు పాటుపడుతున్నారు.



నాణ్యమైన విద్యను అందిస్తున్నాం...

- దినేష్, ప్రధానోపాధ్యాయుడు

మా పాఠశాలలో గత సంవత్సరం ప్రారంభమైన ఇంగ్లీష్ మీడియంలో మొదటి సంవత్సరం 210 మందితో ప్రారంభించాం. గత ఏడాది మంచి ఫలితాలు రావడంతో ఈ సంవత్సరం మరో 110 మంది విద్యార్థులు అధికంగా చేరారు. మేము సైతం ప్రతి మూడు నెలలకు పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సర్కార్ బడికి పిల్లలను పంపించేలా చూడాలని ప్రోత్సహిస్తున్నాం.



చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం...

- కుడ్మెత సుధాకర్, ఎంఈఓ

మండలం మొత్తంలో కేవలం ఒక్కటే ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉన్నందున చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. పిల్లల పోషకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి విద్యాబోధనపై చర్చిస్తున్నాం. గత ఏడాది కంటే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరగడంతో కొంత ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. ఇంకా ముగ్గురు ఉపాధ్యాయులు ఇక్కడ అవసరం ఉందని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయాలి : తహసీల్దార్

సిర్పూర్(యు): ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ సూచించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విరాసత్‌లు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ చేపడుతోందని తెలిపారు. పదిహేను రోజుల్లో గ్రామాల్లో ఈ విషయంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభలు ఏర్పాటు చేసి వెంటనే విరాసత్ చేయడానికి తగిన చర్యలు చేపట్టాలన్నారు. సమగ్ర సర్వేతో వచ్చిన సమస్యలను పరిష్కరించాలన్నారు. రేషన్ కార్డులు, పట్టా తదితర అంశాలలో తప్పొప్పులు ఉంటే సవరించాలని అన్నారు. వీటిలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా సిబ్బంది పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఆదేశించారు. సమావేశంలో ఆర్ఐ సంతోష్, వీఆర్వోలు అశోక్, శంకర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పనితీరుపై విమర్శలు సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ, ఎంపీపీ

- జడ్పీటీసీ నాగేశ్వర్‌రావు, ఎంపీపీ ఆర్థిక

వాంకిడి: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ దుర్గం ఆర్థిక అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేస్తున్న మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో టీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం అర్థ రహితమన్నారు. కాంగ్రెస్ పాలనలో చేయని అభివృద్ధి పనులను టీఆర్ఎస్ కేవలం మూడు సంవత్సరాల్లో చేపట్టిందని చెప్పారు. ఈమ ఉనికిని కాపాడుకోవడానికి సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు టీఆర్ఎస్ ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల ద్వార రైతులకు నీటి చుక్క అందలేని పరిస్థితి ఉండేదని చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మిషన్ కాకతీయ పథకంలో చెరువులను పునరుద్ధరణ చేసి రైతులకు సాగునీరు అందించే కార్యక్రమాలను చేపడుతుందన్నారు. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, బీసీ, మైనార్టీలకు గురుకులాలు ఏర్పాటు చేసి విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుపోతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో 200 రూపాయలు ఉన్న పింఛన్‌లు నేడు వెయ్యి నుంచి 1500 వందలకు పెంచిన ఘనత టీఆర్ఎస్‌కే దక్కుతుందని తెలిపారు. దళితులకు మూడు ఎకరాలు, వాటర్‌గ్రిడ్ ద్వార ఇంటింటినల్లా కనెక్షన్ ఇవ్వడానికి ప్రభుత్వం కృషిచేస్తుందని వారు అన్నారు. కల్యాణలక్ష్మి, షాదిముబార్ ద్వార పెళ్లిల్లు చేయడానికి 75 వేల రూపాయలను అందించి సీఎం కేసీఆర్ నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్నారని వారు గుర్తు చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలతో పాటు జాతీయ స్థాయిలో నాయకులు హర్షిస్తున్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తించుకోవాలన్నారు. ఇప్పటికైనా ఈ విమర్శలు మానుకోవాలని వారు హితువు పలికారు. సమావేశంలో మండల ఉపాధ్యాక్షుడు గోల్ల, ఎంపీటీసీ ఉషా, టీఆర్ఎస్ నాయకులు సదాశివ్, మనోజ్, సత్యనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ కార్మికులకు సన్మానం

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా కైరిగూడ ఓపెన్‌కాస్ట్‌లో విదులు నిర్యహిస్తు సోమవారం పదవీ విరమణ పొందిన శామిన్, రాజంలను అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సంస్థలో సుదీర్ఘకాలం విధులు నిర్యహించి పదవీ విరమణ పొందుతున్న కార్మికులు అభినందనీయులన్నారు. పదవీ విరమణ సందర్భంగా యాజమాన్యం నుంచి వస్తున్న డబ్బులను దుర్వినియోగం చేసుకోకుండా శేషజీవితాన్ని సుఖ సంతోషలతో గడుపాలని సూచించారు. కార్యక్రమంలో కాలరీ మేనేజర్ జి.శంకర్, అధికారుల సంఘం కార్యదర్శి మదుసుదన్, ఇంజనీర్ శ్రీనివాసరావ్, యూనియన్ నాయకులు భాస్కరాచారి, దివాకర్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

వాంకిడిలో అటెండర్‌కు...

వాంకిడి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేసి సోమవారం పదవీ విరమణ పొందిన అటెండర్ వెంకటేశంను ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి గోపాల్ మాట్లాడుతూ అంటెడర్ వెంకటేశం కళాశాలల్లో చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఉద్యోగంలో చేసిన సేవలను బట్టి గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వాంకిడి కళాశాల ప్రిన్సిపాల్ మాధవ్‌రావు, రెబ్బెన ప్రిన్సిపాల్ శేఖర్, బెల్లంపల్లి బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జూ నియర్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు లక్ష్మన్‌రావు, పదవివిరమణ పొందిన ప్రిన్సిపాల్ హరినాథ్, కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర కోశాధికారి శ్రీనివాస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతోనే భవిష్యత్తు : ఎస్సై

సిర్పూర్(యు): ఆదివాసీ యువత చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని ఎస్సై రామారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఖాతిగూడకు చెందిన గిరిజన విద్యార్థులు బడికి వెళ్లడం లేదని తెలియడంతో పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గిరిజన విద్యాభివృద్ధికి ప్రభుత్వం గ్రామాలలో పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపించాలన్నారు. అనంతరం ముగ్గురు డ్రాప్‌అవుట్ పిల్లలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద సెడ్మెకి బొజ్జిరావు, ఉపాధ్యాయులు తులసీరాం పాల్గొ న్నారు.

టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు

సిర్పూర్(యు): మండల కేంద్రంలో సోమవారం జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సెడ్మెకి సీతారాం, స్థానిక సర్పంచ్ ఆత్రం ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు ముమ్మరంగా కొనసాగుతుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు ధర్మారావు, జేఏసీ నాయకుడు వెంకటేష్ పాల్గొన్నారు.

హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఆసిఫాబాద్: హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోగె ఉపేందర్ కోరారు. సోమవారం హమాలీలు చేపడుతున్న సమ్మె దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. హమాలీలకు కనీస వేతనం రూ.30 వేలు చెల్లించి, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. పది లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడి వినతి పత్రాన్ని తహసీల్దార్ పరిమళ్ భౌమిక్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నర్సయ్య, హమాలీ సంఘం నాయకులు సుధాకర్, కేశవ్, మోహన్, ప్రకాష్, భావూజీ, దేవాజీ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వినతి

రెబ్బెన: వర్షాకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపజేయాలని సోమవారం తహసీల్దార్ రమేష్‌గౌడ్‌కు ఎమ్మార్పీఎస్ ఆధ్యర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి భానయ్య మాట్లాడుతు 23 సంవత్సరాలుగా ఎస్‌సీల వర్గీకరణకు పోరాడుతున్నామని అన్నారు.. అయినప్పటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణపై దాట వేసే ధోరణి అవలంబిస్తున్నాయన్నారు. అందుకు నిరసనగానే మంగళవారం నుంచి దీక్షలు, నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.ప్రభాకర్, మండల ఇన్‌చార్జి మొగిలి, గోపాలకృష్ణ , రమేష్, రామస్వామి, రాజేష్, నరసింహులు , శ్రీను, బాపు, తదితరులు పాల్గొన్నారు.

'సాక్షర భారత్ కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలి'

రెబ్బెన: మండలంలోని సాక్షరభారత్ కేంద్రాలను సక్రమంగా నిర్వహంచాలని ఏపీఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సాక్షరభారత్ గ్రామ కో ఆర్డినేటర్లకు నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడారు. కార్యక్రమంలో సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ సాయిబాబాతో పాటు గ్రామ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

చెలిమెల ప్రాజెక్టు నీటి విడుదల



సాగునీటిని విడుదల చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

తిర్యాణి : మండలంలో నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు చెలిమెల ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా నీటిని సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు విడుదల చేశారు. కార్యక్రమంలో సర్పంచు రత్నంబాయి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేష్, జగదీష్, డీఈ సుకుమార్ పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పని చేయాలి

డీటీవో అజ్మీరా శ్యాంనాయక్



సమావేశంలో మాట్లాడుతున్న డీటీవో శ్యాంనాయక్

ఆసిఫాబాద్ : ఆర్టీసీ డ్రైవర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా రవాణాధికారి అజ్మీర శ్యాంనాయక్ అన్నారు. సోమవారం డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రమాదరహిత వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డ్రైవర్లు ఏకాగ్రతతో బస్సులను నడపాలని తద్వారా ప్రమాదాల నుంచి బయట పడవచ్చన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని, డీజిల్‌ను పొదుపు చేసి నష్టాల్లో ఉన్న సంస్థను కాపాడాలని సూచించారు. అనంతరం ఉత్తమ డ్రైవర్లు మోహన్, అమీర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎం శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జాకబ్, ఎస్టీఐ కృష్ణకుమార్, ఏఎంఎఫ్ సదాకర్, గుర్తింపు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అణగదొక్కుతున్న అగ్రవర్ణాలు

బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు తుమ్మ రమేశ్

బెజ్జూరు : చట్ట సభల్లో బీసీలకు అవకాశం కల్పించకుండా అగ్రవర్ణాలు అణగదొక్కుతున్నాయని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు తుమ్మ రమేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీ కుస్తులకు చట్టసభల్లో అవకాశం ఇవ్వకపోవడంతో బీసీలు అన్ని రంగాల్లో వెనకబాటుకు గురై అన్యాయం కలుగుతోందన్నారు. అగ్రవర్ణ పాలకులు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడంతో బీసీలు అన్ని రంగాల్లో వెనకబడ్డారని చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీలంతా ఐక్యమై ప్రభుత్వాలపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. రిజర్వేషన్‌ల అమలుకై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా ఈ నెల 14న బీసీ సంఘం గ్రామ, మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పెర్క కృష్ణ, కోల శంకర్, వెంకటేష్, అవధూత శ్రీనివాస్, కోటేష్, పిరిసింగుల శ్రీనివాస్, బెన్ని శ్యాంసుందర్, సుధాకర్ గౌడ్, సామల తిరుపతి, కోట్రంగి రామకృష్ణ, వెంకటేష్, నరేష్‌గౌడ్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాలు

ఆసిఫాబాద్ : విద్యారంగ సమస్యల భవిష్యత్ కార్యాచరణపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాలు సోమవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ పాల్గొని మాట్లాడారు. విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరాయంగా పోరాటాలు చేపడుతోందన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై అధ్యయనం చేసి భవిష్యత్ కార్యచరణతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు రాకేష్, కార్తీక్, సాయికృష్ణ, రాజ్‌కుమార్, వినోద్, జయశ్రీ, అఖిల విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్

చిరు వ్యాపారులకు 'గిరిగిరి' వల

• కోరలు చాస్తున్న డైలీ ఫైనాన్స్ భూతం



ఆంధ్రజ్యోతి ఫోకస్

(ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్)

గిరిగిరి చిట్టీల రూపంలో డైలీ ఫైనాన్స్ భూతం జిల్లాలో రోజురోజుకు విస్తరిస్తోంది. చిరువ్యాపారుల ఆర్థిక అవసరాలు, బ్యాంకుల్లో పరపతి లోపించడం తదితర అంశాలు డైలీఫైనాన్స్ విస్తరించేందుకు పరోక్షంగా దోహదం చేస్తున్నాయి. అక్రమంగా డైలీ ఫైనాన్స్‌లు నిర్వహిస్తున్న కొందరు వడ్డీ వ్యాపారులు ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక మొత్తం గుంజుతూ చిరువ్యాపారులను పిండుకుంటున్నారు. జిల్లాలో ప్రధాన పట్టణాలైన కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, కౌటాల, రెబ్బెన, కెరమెరి, వాంకిడి, జైనూర్ వంటి మధ్య తరహా పంచాయతీల్లోనూ ఈ దందా జోరుగా కొనసాగుతోంది. అనధికార గణంకాల ప్రకారం సు మారు 500 మందికి పైగా ఈ తరహా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు చిరు వ్యాపారులు చెబుతున్నారు. అంతా గుట్టుగా సాగుతున్న ఈ అక్రమ దందాలో ప్రధానంగా చిరు వ్యాపారులే సమిధలుగా మారుతున్నారు. ముఖ్యంగా ఈ వడ్డీ వ్యాపారులు బడ్డికొట్టులు, తోపుడు బండ్లు, కూరగాయల దుకాణాలు, టీకొట్లు, బార్బర్‌లు, లాండ్రీ షాపులను, మొబైల్ సెంటర్లు వంటి నిర్వాహకులను లక్ష్యంగా చేసుకుని ఈ తరహా వడ్డీ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా నిర్వహించుకుంటున్నారు.ఈ దందా మనీ ల్యాండరింగ్ చట్టం పరిధిలోకి వస్తుందని స్పష్టంగా తెలిసినప్పటికీ పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అవసరాన్ని బట్టి వడ్డీ వసూలు

గిరిగిరి చిట్టీలుగా పిలువ బడే ఈ డైలీ ఫైనాన్స్ బారినపడి వేలాది మంది ఆర్థికంగా తీవ్రంగా నష్ట పోతున్నారు. ముఖ్యంగా డబ్బులు అవసరాన్ని బట్టి ఈ ఫైనాన్స్ నిర్వాహకులు 15 నుంచి 22 శాతం వరకు వసూలు చేస్తున్నట్లు వ్యాపారుల మాటలను బట్టి తెలుస్తోంది. ఇదంతా వెయ్యి రూపాయల నుంచి పది వేల రూపాయల వరకు మాత్రమే కొనసాగుతోంది. డబ్బులు అవసరమయ్యే వ్యక్తులు గిరిగిరి చిట్టీ నిర్వాహకులకు తీసుకునే సొమ్ములో ముందుగానే 20 శాతం చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన సొమ్మును రుణ దాత, రుణ గ్రహీతల అవగాహన మేరకు రెండు నెలల నుంచి మూడు నెలల మధ్య తీసుకున్న మొత్తం సొమ్మును చెల్లించాల్సి ఉంటుంది. ఈ లెక్కన మామూలుగానైతే వెయ్యికి వంద రూపాయలు ముందే కమీషన్ చెల్లిస్తున్నారు. తరువాత తీసుకున్న వెయ్యి రూపాయలను మూడు నెలల కాలపరిమితి లోపు చెల్లించాల్సి ఉంటుంది. ఇక డబ్బులు అత్యవసరమై అధిక మొత్తం కావాలనుకుంటే ముందుగానే రూ.2000 చెల్లించి మిగిలిన రూ.10 వేలను రోజు వారి పద్దతిపై మూడు నెలల్లోపు పూర్తిగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ లెక్కన 22 శాతం వరకు వడ్డీ సదరు వ్యాపారికి సమకూరుతోంది. అయితే ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు చేయడంతో కరెన్సీ అందుబాటులో లేదన్న సాకు చూపి డైలీ వ్యాపారులు కాలపరిమితిని రెండు నెలలకు కుదించినట్లు చెబుతున్నారు. ఈ లెక్కన చూ స్తే ఇంకా అధిక వడ్డీ వసూలు చేస్తున్నట్లే.

'ముద్ర' అడ్రస్ ఎక్కడ..?

కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకు ఆర్థికంగా దన్నునివ్వడం, ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడం కోసం ప్రత్యేకంగా ముద్ర అనే పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఈ పథకం కింద మూడు క్యాటగిరిల్లో రూ.50 వేలు మొదలుకుని పది లక్షల రూపాయల వరకు పూచీక త్తు లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకం ప్రారంభమై ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు దీనిపై కనీస అవగాహన లేక పోవడం చిరు వ్యాపారులకు శాపంగా మారింది. దాంతో చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకునే వ్యక్తులు డైలీ ఫైనాన్స్ వ్యాపారుల వలకు చిక్కి ఆర్థికంగా నిలువుదోపిడీకి గురవుతున్నారు. అధికార యంత్రాంగం ముద్ర పథకంపై అవగాహన కల్పిస్తే డైలీ ఫైనాన్స్ అరాచకాలను కొంతలో కొంతైనా అరికట్టే అవకాశం ఉంటుందని బ్యాంకర్లు చెబుతున్నారు. బ్యాంకర్లు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ లబ్ధిదారులకు అవగాహన లేక పోవడంతో వారు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారనేది బ్యాంకర్ల వాదన. ముద్ర పథకం కింద శిశు, కిశోర, తరుణ్ వంటి మూడు క్యాటగిరిల్లో రుణాలు ఇస్తుండగా ఇందులో శిశు పథకం కింద రూ.50 వేలు, కిశోర పథకం ద్వారా రూ.50 వేల నుంచి రూ.5 లక్షలు, తరుణ్ పథకం ద్వారా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా రుణాలు ఇస్తున్నారు. పది లక్షలు ఆ పైబడిన రుణ సహాయానికి రిజర్వు బ్యాంకు నిబంధనలను అనుసరించి తీసుకున్న రుణానికి సరిపడు విలువ కలిగిన సెక్యూరిటీ తీసుకుని రుణ వితరణ జరుపుతున్నారు.

'ముద్ర'లో 200 మందికి పైగా రుణాలు

జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ముద్ర పథకం ద్వారా మూడు క్యాటగిరిల్లో కలిపి 200 మందికి పైగా రూ.50 వేలు మొదలుకుని రూ.10 లక్షల వరకు రుణాలు ఇచ్చాం. ఈ పథకంపై సరైన అవగాహన లేకపోవడంతో చిరు వ్యాపారులు నష్ట పోతున్న మాట వాస్తవం. త్వరలో దీనిపై అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలన్న యోచనలో ఉన్నాం. రూ.10 లక్షల వరకు తీసిన రుణాలకు ఎలాంటి హామీ (పూచీ కత్తు) అవసరం లేదు.



ప్రసాద్, లీడ్ బ్యాంకు మేనేజర్, ఆదిలాబాద్

బ్యాంకుల చుట్టూ తిరిగి బేజార్ ...



వ్యాపార నిమిత్తం రుణాల కోసం బ్యాంకుల చుట్టూ కాళ్లకు చెప్పులరిగేలా తిరిగాం. ఫలితం లేదు. దిక్కులేక అధిక వడ్డీకి గిరిగిరి వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకుంటున్నాం. బ్యాంకుల్లో నిబంధనలు సులభతరం చేస్తే మాకు ఈ దుస్థితి పట్టేది కాదు. వ్యాపారంలో కాస్తంతా లాభం గిరిగిరి కట్టగా మిగిలిన డబ్బుతో ఇల్లు గడపడం కష్టంగా ఉంది.

సామెల రమేష్-చిరు వ్యాపారి, ఆసిఫాబాద్

పైరవీకారులకే ఇస్తున్నారు...



బ్యాంకుల్లో రుణాలు పొందాలంటే పలుకుబడి, పరపతి ఉన్నోడికి తప్ప మాలాంటి సామాన్యులకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు అడ్డమైన నిబంధనలు పెడుతున్నాయి. బ్యాంకుల్లో రుణాలు ఇవ్వక పోవడం వల్లే అధిక వడ్డీకి రుణాలు తీసుకుని నష్ట పోతున్నాం. కేంద్ర ప్రభుత్వం పెట్టిన పథకంపై అసలు మాకు అవగాహనే లేదు.

షాకీర్ హుస్సెన్, పండ్ల వ్యాపారి, ఆసిఫాబాద్

ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభం

ఆసిఫాబాద్ : పవర్ ఫౌండేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సేవలు అందించడం అభినందనీయమని డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు, డీటీవో శ్యాంనాయక్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అంబులెన్స్‌ను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. నిరుపేద రోగులకోసం పవర్ ఫౌండేషన్ ముందుకు వచ్చి ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించడం హర్షనీయమన్నారు. రోగులు ఈ ఉచిత అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఫౌండేషన్ ఇన్‌చార్జి రత్నాకర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఒకవేళ రోగి పరిస్థితి విషమిస్తే హైదరాబాద్ వరకు పూర్తి పెట్రోల్ చార్జీలతో సహా ఉచితంగా ఆసుపత్రులకు తరలించనున్నట్లు తెలిపారు. అంబులెన్స్ సర్వీస్ టోల్‌ఫ్రీ నెం. 9542000664ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఓ సతీష్‌కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ విద్యాసాగర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో, డీటీవోలు

డీటీఎఫ్ జిల్లా కార్యవర్గం

కాగజ్‌నగర్ : డీటీఎఫ్ జిల్లా కార్యవర్గం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా మడావి రమేశ్, ఉపాధ్యక్షులుగా ఆత్రం ఆనంద్ రావు, రాథోడ్ రవిత, బానోత్ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఎం. రాజకమలాకర్ రెడ్డి, కార్యదర్శులుగా మెస్రం నాగోరావు, జాడి ప్రభాకర్, మడావి ధర్మయ్య, ఆత్రం పితంబర్, రాష్ట్ర కౌన్సిలర్లుగా కొండయ్య, దుర్గం విస్తారు, రాజన్న, విజయ్ ప్రకాష్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా మోహన్, సభ్యులుగా భట్టుపల్లి రవీంద్రచారి, నరేష్‌లు ఎన్నికయ్యారు.



రమేశ్, రాజ్‌కమలాకర్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కలెక్టర్ కార్యాలయంలో వినతుల వెల్లువ

● ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి ● కలెక్టర్ ఆర్వీ కర్ణన్

మంచిర్యాల క్రైం : మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి వినతులు వెల్లువెత్తాయి. సుమారు 200 లకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన ప్రజలు సదరం సర్టిఫికెట్ అందించాలని, ఓసీ నిర్వాసితులకు న్యాయం చేకూర్చాలని, భూ వివాద సమస్యలు పరిష్కరించాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలని ఫిర్యాదులు సమర్పించారు.


కలెక్టర్‌కు వినతులను సమర్పిస్తున్న ప్రజలు, ఓపెన్‌కాస్ట్ గుత్తెదారుపల్లి భూ నిర్వాసితులు

● దరఖాస్తులకు గడువు పొడిగించాలి..

- ఐక్య విద్యార్థి సంఘం నాయకులు

ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు తేదీని పొడిగించాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘం నాయకులు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి అరిగెల తిరుమల్‌రావు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, వేముల కిరణ్, జుమ్మిడి గోపాల్, రాంటెంకి సుధాకర్, తదితరులు ఉన్నారు.

● వైద్యులను నియమించాలి..

- కొలిపాక శ్రీనివాస్, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధి

బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య నిపుణులను నియమించాలని మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో 8 మండలాలకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సేవలందిస్తుందని, ఆసుపత్రిలో వైద్య నిపుణులు లేకపోవడం వల్ల రోగాల భారిన పడిన రోగులకు వైద్యం అండటం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలని కోరారు.

● మరుగుదొడ్ల బిల్లులు అందించాలి..

- గొల్లపల్లి గ్రామస్థులు

హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామంలోని గొల్లపల్లికి చెందిన వారు తమ వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు అందించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. మరుగుదొడ్లు నిర్మించుకొని సంవత్సరం పూర్తయినప్పటికీ వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు అధికారులు అందించడం లేదని వాపోయారు. వినతి పత్రం అందజేసిన వారిలో రామాగౌడ్, గెల్లు పోచన్న, తదితరులు ఉన్నారు.

● ఓసీ నిర్వాసితులను ఆదుకోవాలి..

- గుత్తేదారుపల్లి గ్రామస్థులు

నస్పూర్ మండలం గుత్తెదారుపల్లి గ్రామంలో ఇళ్లు నిర్మించుకొని కొన్నేళ్లుగా జీవిస్తున్న వారికి ఓపన్‌కాస్ట్ కింద ఇళ్లను, భూములను కోల్పోయామని, మరికొందరు ఇళ్లు లేక అక్కడే జీవిస్తున్నామన్నారు.

చెట్ల పొదలకు పాములు అధికంగా వస్తున్నాయని, తమకు ఇళ్లు నిర్మించేందుకు భూమిని ఇప్పించి నష్ట పరిహారం అందించాలని, కూలీ డబ్బులు ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కట్ట భూలక్ష్మి, నర్సింహస్వామి, చెవుల లక్ష్మి, తదితరులు ఉన్నారు.

● అక్రమ ప్లాట్‌లను రద్దు చేయాలి..

- పడ్తనపల్లి గ్రామస్థులు

హాజీపూర్ మండలం పడ్తనపల్లి ఎల్లంపల్లి ముంపు గ్రామస్థులకు ఇచ్చిన ఆర్ ఆండ్ ఆర్ కాలనీలోని ప్లాట్లలో తమ ఊరికి చెందని వ్యక్తులకు ప్రజా ప్రతినిధి తమ్ముడు ఇష్టారాజ్యంగా ఫ్లాట్లు చేస్తూ అమ్ముకుంటున్నాడని, వాటిని సంబంధిత అధికారులు రద్దు చేసి వ్యక్తులపై, అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు శెట్టి శ్రీనివాస్, చెరుకు రాజయ్య, గొల్ల శ్రీనివాస్‌లు వినతి పత్రం అందజేశారు.

● న్యాయం చేయాలని మహిళ వినతి..

లక్షెట్టిపేటకు చెందిన ఆసాది వేణి సువేణి తన భర్త నుంచి పోషక ఖర్చుల నిమిత్తం నెలకు రూ. 4500 ఇవ్వాలని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ గత 18 నెలలుగా ఇవ్వడం లేదని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

● సబ్ స్టేషన్ ప్రారంభించాలి..

జైపూర్ మండలం ఇందారం గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయినప్పటికి దాని ప్రారంభం నోచుకోక గ్రామస్తులకు తీవ్రంగ విద్యుత్ అంతరాయం కలగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సబ్ స్టేషన్‌ను ప్రారంభించి తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో తిరుపతి, రాకేష్, తదితరులు ఉన్నారు

కవ్వాల టైగర్‌జోన్‌లో శిక్షణ ఐఏఎస్‌ల పర్యటన

జన్నారం : కవ్వాల టైగర్‌జోన్‌లో ట్రెయినీ ఐఏఎస్‌లు సోమవారం తెల్లవారుజామున అల్లినగర్, దొంగపెల్లి, మల్యాల అటవీ ప్రాంతంలో పర్యటించారు. ఇక్కడ ఉన్న అడవిలో ఉండే వన్యప్రాణుల గురించి ఎఫ్ఆర్ఓ రాజారావును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో నివసించే గిరిజనులు వారి జీవన స్థితిగతులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇక్కడి సంస్కృతి సాంప్రదాయాలు, వారి పద్ధతులపై ఆరా తీశారు. అనంతరం మండల కేంద్రంలోని జింకల శరణాలయం, అధ్యయన కేంద్రాలను సందర్శించారు. హరిత రీసార్ట్‌లో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికి యాదాద్రి, లక్నవరం, ఆదిలాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ముఖ్య ప్రదేశాలను రాష్ట్ర దర్శన్‌లో భాగంగా సందర్శిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ రాష్ట్ర ధర్శన్ వల్ల రాష్ట్రంలో ఉండే ముఖ్య వనరులు, గిరిజనుల పరిస్థితులు, అటవీ ప్రాంతాలు, సందర్శన ప్రదేశాలు, పర్యాటక ప్రదేశాలు, అడవులు, సాంప్రదాయాలు, సంస్కృతులపై అవగాహన పెరుగుతుందన్నారు. అనంతరం కడెం ప్రాజెక్టును తిలకించేందుకు వెళ్లారు. సందర్శించిన శిక్షణ ఐఏఎస్‌లలో సతీష్, గోపి, దిపేష్, హనుమంత్, ఉదయ్, ప్రియంక, క్రాంతిలు ఉన్నారు. వారి వెంట స్థానిక తహసీల్దార్ మనోహర్‌రావు, ఎకో టూరిజం జిల్లా అధికారి రవికుమార్, ఆర్ఐ సంతోష్ తదితరులు ఉన్నారు.


మొక్కలు నాటుతున్న శిక్షణ ఐఏఎస్‌లు

'విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

మంచిర్యాల రూరల్ : రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో తెరాస ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నవతెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్‌టీఎస్ఎఫ్) రాష్ట్ర అధికార ప్రతినిధి రాంప్రసాద్ అన్నారు. సోమవారం హాజీపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్‌టీఎస్ఎఫ్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీఓ నంబర్ 99 పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం అన్యాయమన్నారు. ప్రైవేటు, కార్పోరేట్ సంస్థలు ఇచ్చే డబ్బులకు ఆశపడి పేద, మధ్యతరగతి విద్యార్దులు చదువుకునే ప్రభుత్వ విద్యా సంస్థలను మూసివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జిల్లాలో ఫీజుల దోపిడి విచ్చలవిడిగీ జరుగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి చంద్రశేఖర్, కార్యధర్శి భూపతి, జిల్లా నాయకులు జియాఓద్దీన్, రాకేష్, మహేష్, సాయికిరణ్, తిరుపతి, వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

'చెట్లతోనే పర్యావరణ సమతౌల్యం'

మంచిర్యాల టౌన్: చెట్లతోనే పర్యావరణ సమతౌల్యం సాధ్యమని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటి, నీరు పోశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు హరితహారం కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు పౌరులందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో క్రీడలు, యువజనశాఖ జిల్లా అధికారి శ్రీధర్‌రెడ్డి, జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి పీఏవీ నర్సింహాచారి, పీడీలు మీనారెడ్డి, గోపాల్, జీవరత్నం, శ్రీనివాస్, గ్రీన్‌కోర్ మాస్టర్ ట్రైనర్ గుండేటి యోగేశ్వర్, అటవీశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న కలెక్టర్, అధికారులు

'టీబీజీకేఎస్‌ను కార్మిక సంఘాలు విమర్శించడం సిగ్గుచేటు'

బెల్లంపల్లి టౌన్ : కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్‌ను, తమ సంఘాన్ని జాతీయ కార్మిక సంఘాలు విమర్శించడం సిగ్గుచేటని టీబీజీకేఎస్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ తెలిపారు. సోమవారం సాయంత్రం బెల్లంపల్లి టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మట్లాడారు. సమావేశంలో టీబీజీకేఎస్ ఏరియ కార్యదర్శి నర్సయ్య, సత్యనారాయణ, ఫిట్ సెక్రటరి దాసరి శ్రీనివాస్, నా యకులు గెల్లి రాజలింగు, దుర్గం శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

'ఎస్‌డీఎల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి'

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలో పని చేస్తున్న ఎస్‌డీఎల్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించి ఆపరేటర్ల ఖాళీలను భర్తీ చేయాలని ఏఐటీయూసీ కార్యదర్శి ల్యాగల శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లోని ఆర్కే-5 గనిని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. డివిజన్‌లో సుమారు 80ఎస్‌డీఎల్ యంత్రాల ద్వారా ఉత్పత్తి జరుగుతోందన్నారు. ప్రస్తుతం ఎస్‌డీఎల్ యంత్రాలకు కావల్సిన సామగ్రి లేనందున యంత్రాలు సరిగా నడువక ఆపరేటర్లు అవస్థలు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి మల్లేష్, ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పెసరి రాజయ్య, బియ్యాని శ్రీనివాస్, రాజేందర్, ఇజ్రాయిల్, రాజయ్య, కోటి, శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

పోరాట ఫలితంగానే బ్యాక్‌లాగ్ పోస్టులకు నోటిఫికేషన్

● ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంతులనాయక్

శ్రీరాంపూర్: సింగరేణిలో భూగర్భ గనులు, ఓపెన్‌కాస్టు ప్రాజెక్టుల ప్రభావిత ప్రాంతాలకు చెందిన గిరిజన యువతకు ఉద్యోగాలు కల్పించాలని బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని చేసిన పోరాట ఫలితంగానే ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ జారీ చేశారని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంతులనాయక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ 2013లో గిరిజన ఉద్యోగులకు 665మంది బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆందోళన నిర్వహించి అప్పటి ముఖ్యమంత్రికి విన్నవించామన్నారు. దీనిపై 2013లో అసెంబ్లీ కమిటీ వేశారని పేర్కొన్నారు. ఆ కమిటీ నివేదిక మేరకు 665పోస్టుల భర్తీకై సింగరేణి యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసిందని పేర్కొన్నారు. అసెంబ్లీలో గిరిజన ఉద్యోగులకు బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాములునాయక్, నోటిఫికేషన్ జారీకి ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనులకు న్యాయం కల్పించాలని నోటిఫికేషన్ విడుదల చేసిన సీఎండీ శ్రీధర్, డైరెక్టర్ పవిత్రన్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. 10వ తరగతి పాసైన గిరిజన యువకులు సింగరేణి విస్తరించిన ఆరు జిల్లాల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌రావు, చీఫ్‌లైజన్ ఆఫీసర్ బాలరాజులు పాల్గొన్నారు.

కోల్‌బెల్ట్ గ్రామపంచాయతీలకు రూ.2.72కోట్ల మంజూరు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి

శ్రీరాంపూర్: మంచిర్యాల జిల్లాలోని కోల్‌బెల్ట్ గ్రామ పంచాయతీలకు ఈ గడిచిన రెండేళ్ళలో కేంద్ర ప్రభుత్వం 2.72కోట్ల నిధులు మంజూరు చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోల్‌బెల్ట్‌లోని సింగాపూర్, తాళ్ళపల్లి, తీగల్‌పహాడ్, నస్పూర్ పంచాయతీ కేంద్రం మంజూరు చేసిందన్నారు.

సింగరేణిలో పని చేస్తున్న 20వేల మంది కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌పీసీ వేతనాలు, బోనస్, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తమ పార్టీ ప్రతినిధి బృందం కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి విన్నవించిందన్నారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందించి సింగరేణి సీఎండీ శ్రీధర్‌తో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడారని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని, సంక్షేమ పథకాల అమలుకై నివేదిక ఇవ్వాలని ఆదేశించారన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కర్నె శ్రీధర్, జిల్లా కార్యదర్శి రంగారావు, ఆకుల అశోక్‌వర్దన్, పిట్టల రవి, అగల్‌దూటి రాజు, బుద్దె రాజన్న, రమేష్, నాగిరెడ్డి రాజిరెడ్డి, గోళ్ళ మహేందర్, శ్రీనివాస్, తూముల నరేష్‌లు పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన అధికారికి సన్మానం

గోదావరిఖని: సింగరేణిలో క్వాలిటీ జీఎంగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన కొమ్ము భైరయ్యను సోమవారం అధికారులు ఘనంగా సన్మానించారు. స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-1 జీఎం వీ విజయపాల్‌రెడ్డి భైరయ్యకు శాలువాకప్పి పూలమాలలు వేసి సత్కరించారు. అలాగే డిప్యూటీ సూపరింటెండెంట్ హరిశంకర్‌కు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా భైరయ్య, హరిశంకర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సేఫ్టీ జీఎం రవి సుధాకర్‌రావు, ఎస్ఓటూ జీఎం త్యాగరాజు, ఇన్‌చార్జి డీజీఎం మంచాల శ్రీనివాస్, నాయకులు ప్రవీణ్‌కుమార్, అనీఫ్ పాల్గొన్నారు. అలాగే సివిల్ డిపార్ట్‌మెంట్‌లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సూపర్ వైజర్‌గా పని చేస్తూ పదవీవిరమణ పొందిన చంద్రమౌళిని అధికారులు శాలువాకప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో సివిల్ ఈఈ వసంత్‌కుమార్, నాయకులు బంగార్‌రెడ్డి, నర్సింహాస్వామి, అబూబాకర్, రాజమౌళి, వెంకటేశ్వర్లు, రాయమల్లు, వెంకటేష్‌బాబు పాల్గొన్నారు.

సింగరేణిలో యువ రక్తం

● పర్సనల్ ఆఫీసర్లుగా 33 మంది యువకులకు ప్రమోషన్లు

శ్రీరాంపూర్: సింగరేణి సంక్షేమ విభాగంలో యువ రక్తం తొణికిసలాడుతోంది. మేనేజ్‌మెంట్ ట్రైనీ పర్సనల్‌గా ఏడాది క్రితం ఉద్యోగాల్లో చేరిన 33 మంది యువకులకు పర్సనల్ ఆఫీసర్లుగా ప్రమోషన్లు కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీరాంపూర్‌లో 8మంది యువ సంక్షేమాధికారులు బాధ్యతలు స్వీకరించారు. ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీ పర్సనల్ అధికారులు నియామకం అయిన తర్వాత వారికి రావాల్సిన ప్రమోషన్ పాలసీని కూడా అప్పుడే ప్రకటించింది. ఈ-1గ్రేడ్‌లో వారిని నియమించింది. సంస్థలో 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న పీజీ విద్యార్హత కలిగిన అంతర్గత కార్మికులు సంక్షేమాధికారులుగా ప్రమోషన్ సాధించినప్పటికీ వారికి ఈ-2, ఈ-3 గ్రేడ్‌లో పదోన్నతులు రాక బాధపడుతున్నారు. శుక్రవారం యువ పర్సనల్ ట్రైనీ అధికారులకు మాత్రం డైరెక్టర్‌గా ఈ-1గ్రేడ్ నుంచి ఈ-3గ్రేడ్‌కు సీనియర్ పర్సనల్ అధికారులు ప్రమోషన్లు కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీరాంపూర్‌లోని ఆర్కే-5 సంక్షేమాధికారి రాజేష్, ఆర్కే-6గనిలో శ్యాంప్రసాద్, ఆర్కే-8గనిలో దేవెందర్‌రెడ్డి, ఆర్కే-7గనిలో శివకుమార్, ఎస్సార్పీ-3గనిలో రాజు, ఆర్కేన్యూటెక్ గనిలో రాజు, ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులో రాజేశ్వర్‌లు శుక్రవారం సీనియర్ పర్సనల్ అధికారులుగా ప్రమోషన్లు పొందారు. ఈ విషయమై యువ అధికారులను ఆంధ్రజ్యోతి కలిసి వారి మనోభావాలను పంచుకుంది.

● సింగరేణి మాకు జీవితాన్ని ఇచ్చింది..

- ఆర్కే-5గని సంక్షేమాధికారి రాజేష్



సింగరేణిలో మా తాత, మా నాన్న పని చేశారు. అదే కుటుంబం నుంచి నేను సింగరేణిలో చేరా. నేను సింగరేణిలో అధికారిగా చేరి కార్మికులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నా. సింగరేణి మాకు జీవితాన్ని ఇచ్చింది.

● అమ్మ కష్టపడి చదివించింది..

- ఎస్సార్పీ-3గని సంక్షేమాధికారి రాజు



నా తండ్రి చిన్నతనంలోనే చనిపోవడంతో మా అమ్మ కష్టపడి చదివించింది. తర్వాత చిన్న ఉద్యోగాలు చేస్తూ ఎంబీఏ పూర్తి చేశా. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో బ్యాంకులో జాబ్ వచ్చినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే ఉద్దేశంతో రాజీనామా చేశా. అనంతరం సింగరేణిలో సంక్షేమాధికారిగా ఉద్యోగం సంపాదించా. నావిజయాలకు నా కుటుంబ సభ్యులే కారణం.

● రైతు కుటుంబం నుంచి వచ్చా..

- ఆర్కే-8 సంక్షేమాధికారి దేవెందర్‌రెడ్డి



నాది వరంగల్ జిల్లా చంద్రయ్యపల్లె గ్రామం. నేను రైతు కుటుంబం నుంచి వచ్చా. అమ్మనాన్నల ప్రోత్సహంతో చదివి కష్టపడి ట్రైనీ పర్సనల్ అధికారిగా ఎంపికయ్యా. సంవత్సరం తిరిగేలోగా సీనియర్ పర్సనల్ అధికారిగా పదోన్నతి లభించింది. సంక్షేమాధికారిగా కార్మికులకు సహాయం చేసే ఉద్యోగం రావడం సంతోషంగా ఉంది.

'రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి'

శ్రీరాంపూర్: సీనియర్ కార్మికుల స్ఫూర్తితో మిగితా కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఆర్కే-6గని మేనేజర్ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కే-6గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన డిప్యూటీ సూపరింటెండెంట్ నరసింహారావు, ట్రామర్లు బీనవేన రాములు, గంగిరెడ్డి, బుచ్చయ్య, సపోర్టుమెన్ సయ్యద్‌మీర్, జనరల్ మజ్దూర్ పర్వరాములు, గుడ్డేటి మల్లయ్యలను పూలమాలలు, శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ కార్యదర్శి పానుగంటి సత్తయ్య, అధికారులు శ్రీనివాసరావు, రాందాస్, శ్యాంప్రసాద్, నాయకులు మేడారపు సత్తయ్య, ముక్కెర రమేష్, రాజయ్య, సుధాకర్, లక్ష్మినారాయణ, పోశెట్టి, మల్లేష్, శేషగిరి, కుమారస్వామి, బాపు తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఆర్కేన్యూటెక్ గనిలో పదవీ విరమణ పొందిన అంకూసయ్య, సమ్మయ్య, సత్యనారాయణ, రాములు, మల్లేషలను గని మేనేజర్ వెంగళరావు సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అధికారులు బిక్షమయ్య, మధుసూదన్, లింగయ్య, మాధవ్, చారి, సత్యనారాయణ, టీబీజీకేఎస్ నాయకులు నర్సయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

ఎస్సార్పీ-1గనిలో పదవీ విరమణ పొందిన అన్వర్, రవీందర్‌రావు, రాజిరెడ్డి, లక్ష్మణ్‌లను డిప్యూటీ మేనేజర్ వెంకటరమణ ఇతర అధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు రవికుమార్, మోహన్‌రెడ్డి, అరుణ్‌కుమార్, బాబు, రాజేందర్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఫిట్ కార్యదర్శి కొలిపాక సమ్మయ్య, సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్కే-6గనిలో పదవీ విరమణ పొందిన కార్మికున్ని సన్మానిస్తున్న గని మేనేజర్ తదితరులు

● సుదీర్ఘ సర్వీసులో..

శ్రీరాంపూర్: సింగరేణిలో సుదీర్ఘ సర్వీసులో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడం అభినందనీయమని శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు అధికారి కవీంద్ర పేర్కొన్నారు. సోమవారం ఓసీపీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన జనరల్ మజ్దూర్ కార్మికులు చిలక వైకుంఠం, ఈపీ హెల్పర్ లక్షెట్టి రాజంలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మేనేజర్ కేవీ.రామారావు, ఇంజనీర్ రవీందర్, టీబీజీకేఎస్ నాయకుడు మహిపాల్‌రెడ్డి, రక్షణాధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, ఫిట్ కార్యదర్శి పెంట శ్రీనివాస్, అధికారులు సరోత్తం, రామరాజు, మందల వీరయ్య, వెంకటయ్య, వెంకటరెడ్డి, రాయమల్లు, ప్రసాద్, శ్యాంసుందర్, రాజారవిచరణ్, సారంగపాణి, రాజేశ్వర్‌రావు, రమణారావు పాల్గొన్నారు.

ఇరుగు.. పొరుగు..

ముంపు గ్రామాలుగా గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని ధర్నా

భూపాలపల్లిటౌన్: ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు 2 సమీపంలో ఉన్న కాలనీలకు ఓసీ గండం పొంచి ఉందని భావించిన ఆయా కాలనీలవాసులు సోమవారం ఆ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 2వ గనిని ఓసీ ప్రాజెక్టుగా మార్చిన విషయం విధితమే. కాగా ఈ ప్రాజెక్టు కింద ఫక్కీర్‌గడ్డ, ఆకుదారివాడ, సెగ్గంపల్లి, కాకతీయకాలనీ, గాంధీనగర్, శాంతినగర్, హనుమాన్‌నగర్, తదితర కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంది. అయితే ఓసీ ప్రాజెక్టు కింద తమ కాలనీలను ముంపు గ్రామాలుగా గుర్తించి తమ ఇళ్లకు నష్టపరిహారం చెల్లించడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు. దీంతో ఓసీ అధికారులు ఏరియా జీఎంకు సమాచారం అందించారు. ఆయన సమస్యలపై మాట్లాడుతానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. జిముడ శంకర్, బుర్ర మనోజ్, బిక్షపతి, రాజయ్య, సమ్మయ్య, రఘుపాల్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధమవుతున్న సంఘాలు

● సెప్టెంబర్ 2వ వారంలో గుర్తింపు ఎన్నికలు జరిగే అవకాశం

(ఆంధ్రజ్యోతి, మంచిర్యాల)

సింగరేణిలో యూనియన్ ఎన్నికలకు కార్మిక సంఘాలు సిద్దమవుతున్నాయి. సెప్టెంబర్ రెండో వారంలో యూనియన్ గుర్తింపు ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు కేంద్ర కార్మిక శాఖ రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే కేంద్ర కార్మిక శాఖ హైదరాబాద్‌లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్యాంసుందర్‌రావును ఎన్నికల అధికారిగా నియమించింది. ఆగస్టులో యూనియన్‌తో, సింగరేణి యాజమాన్యంతో ఒక సంయుక్త సమావేశం నిర్వహించి అందులో తేదీని ప్రకటించే అవకాశం ఉంది. మొత్తం 13 నుంచి 17 సంఘాలకు పోటీ చేసే అవకాశం ఉంది. టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, సీఐటీయూ, బీఎంఎస్, టీఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ తదితర కార్మిక సంఘాలు పోటీలో ఉండే అవకాశం ఉన్నది. ఎలాగైనా మరోసారి గుర్తింపును సాధించాలని టీబీజీకేఎస్ తమ శ్రేణులను సిద్ధం చేస్తుండగా ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎన్‌టీయూసీలు గుర్తింపును సాధించాలని పట్టుదలతో ఉన్నాయి. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మధ్యన ఎన్నికల పొత్తు ఉండే అవకాశం ఉన్నది. ఇప్పటికే కేంద్ర స్థాయిలో ఇందుకు సంబంధించి చర్చలు కూడా జరిపారు. బీఎంఎస్, సీఐటీయూ, విప్లవ కార్మిక సంఘమైన ఐఎఫ్‌టీయూ కూడా ఎన్నికల్లో తమ సత్తా చాటాలని భావిస్తున్నాయి. ఈ నెల 17, 18 తేదీల్లో జరగనున్న జేబీసీసీఐ సమావేశాల్లో బొగ్గుగని కార్మికుల పదో వేతన ఒప్పందాన్ని చేసుకొని కార్మికులలో ప్రచారానికి వెళ్లాలని జాతీయ కార్మిక సంఘాలు భావిస్తున్నాయి. ఎన్నికల ముందే వారసత్వ ఉద్యోగాలకు సంబంధించి కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అమలు చేయించడానికి టీబీజీకేఎస్ ప్రయత్నాలు చేస్తోంది. ఈసారి గుర్తింపును సాధించాలని ప్రధాన కార్మిక సంఘాలన్నీ కూడా పోటీ పడనున్నాయి. ఎన్నికలను వెంటనే జరపాలని, సింగరేణి యాజమాన్యం కూడా కేంద్ర కార్మిక శాఖకు లేఖ అందించింది. జాతీయ కార్మిక సంఘాలు కూడా వెంటనే ఎన్నికలు జరపాలని, అయితే 4 సంవత్సరాల గుర్తింపు యూనియన్ కాలపరిమితిని రెండు సంవత్సరాలకు కుదించాలని, కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయను ఇటీవలే ఢిల్లీలో కలిసి జాతీయ కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేశాయి.

హరిత విప్లవం...

- సోయం బొజ్జిరావు స్ఫూర్తి
- గుండాల గ్రామంలో గిరిజనుల ఆదర్శం
- భూసార సంరక్షణ... నాపరాళ్లపైనే సాగు బాట


గుండాల గ్రామంలో పరిచినట్లు ఉన్న బండరాళ్లు

తిర్యాణి : తిర్యాణి మండలం గుండాల గ్రామ గిరిజనులు భూసార సంరక్షణలో విప్లవం సృష్టించి వ్యవసాయం సాగులో ఆదర్శంగా నిలిచారు. కాలినడకకైనా సక్రమంగా దారిలేని ఈ మారుమూల గ్రామంలో 389 ఎకరాల పట్టాల భూమి ఉన్నా సాగుకు అనుకూలంగా లేదు. ఎటుచూసినా రాళ్లు రప్పలు తప్ప మట్టి కనిపించదు. ఈ భూమిలో కోనసీమను మరిపించేలా పంటలు సాగు చేస్తూ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చారు. కనీసం 10 కిలో మీటర్లు అటవీ మార్గంలో నడిస్తే కానీ గ్రామం కనిపించదు. కొండవాలుల్లో పచ్చని పైర్లు, రాళ్లలో సాగును చూసిన వారిని సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తోంది. రాతి భూములను తమ ఆలోచనతో సారవంతం చేసుకున్నారు. ఇంకిపోతున్న చెరువులో నుంచి భగీరథ యత్నంలో పంటలకు తడిపెడుతున్నారు. వరి, పత్తి, కంది, మొక్కజొన్న తదితర పంటల్లో అధిక దిగుబడిని సాధిస్తున్నారు. కనీస సదుపాయాలతో పాటు కాలినడకనా కడు కష్టంగా ఉన్న అతిమారుమూల గ్రామమైన గుండాల గిరిజనులు తరగని ఆత్మవిశ్వాసంతో పంటలను పండిస్తున్నారు. రాళ్లతో పరిచినట్లున్న భూమిలో ఇతర ప్రాంతం నుంచి మంచి మట్టిని తెచ్చి పోసి పంట భూమిగా సిద్ధం చేసుకుంటున్నారు. భూమిని సారవంతంగా చేసుకుని పంటలు పండించుకునే పద్ధతి చూపిన ఈ గిరిజనులు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇక్కడి నేలపై ఒక్క అడుగు మందంతో సారవంతమైన మట్టి పోసి మంచి దిగుబడిని సాధిస్తున్నారు.


మట్టి పోసి ఏర్పాటు చేసుకున్న పొలాలు

సోయం బొజ్జిరావు పట్టుదల

కావాల్సినంత పట్టా భూమి ఉన్నా పంటలు లేక కటిక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న గుండాల గిరిజన గూడెంలో ఉదయించిందో కిరణం. ఈ గ్రామంలో సోయం బొజ్జిరావు పట్టుదలతో 1990లోనే ఎమ్మెస్సీ బీఈడీ చదివిన తొలి గిరిజనుడయ్యారు. తమ గ్రామస్థులు పంటలు లేక పస్తులుండే ధీన స్థితి నుంచి ఎలాగైనా గట్టెక్కించాలన్న ఆలోచనలో పడ్డారు. ఉద్యోగావకాశం వచ్చినా వదిలి పెట్టుకుని గ్రామాన్ని సుభిక్షంగా చూడాలన్న తపనతో ఉన్న బొజ్జిరావుకు ఒక ఆలోచన తళుక్కుమంది. వెంటనే ఆచరణలో పెట్టారు. రాళ్లతో నిండిపోయిన భూమి చూస్తూ ఏడ్చేకంటే ఆ భూమిలో వేరే చోటు నుంచి సారవంతమైన మట్టిని తరలించుకు వచ్చి ఒక అడుగు మందం నింపారు. భూమిని సాగు చేసి పదును పెట్టి వరి పంట వేశారు. ఎరువుగా పశువుల పేడను ఉపయోగించి ఆ ఏడాది ఆశించిన దిగుబడి సాధించారు. దీంతో ఆ గ్రామస్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఒక్కరొక్కరుగా తమకున్న భూమిలో కొద్ది కొద్దిగా తెచ్చుకున్న మట్టి పోసి పంటలు పండించడం మొదలు పెట్టారు. ఇలా పదిహేడేళ్ల క్రితమే బొజ్జిరావు భూసార పరీక్షలలో తొలిపాఠం నేర్పి ఆదర్శప్రాయులయ్యారు. 1995లో ఆయన అకాల మరణం పొందగా అక్కడి గిరిజనులు బొజ్జిరావు బాటలో నడిచి అడవిలో హరిత విప్లవాన్నే తీసుకువచ్చారు. నేడు గుండాల గ్రామ పంచాయతీ ప రిధిలోని పరిధిలోని దొడ్డిగూడ, పూనుగూడ, దాబగూడ, చిక్కగూడ, అర్కగూడ, రాజుగూడ, గూడేలకు చెందిన రాతి నేలపై మట్టి పోసుకుని వందెకరాలకు పైగా వరి, మక్క, పెసర ఖరీఫ్ పంటలతో పాటు కంది, పెసర, శనగ, జొన్న పంటల్ని రబీ పంటలుగా పండిస్తున్నారు. గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన మైసమ్మ చెరువు నీటిని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటున్నారు. వర్షాభావ పరిస్థితుల్లో చెరువులో నీరు అడు గంటి పోతుంటే మోటార్లు, తాత్కాలిక పైపు లైన్‌లు వేసుకుని భగీరథ యత్నం చేస్తున్నారు.

చెరువులు, కుంటల నిర్మాణం

ప్రకృతి కరుణించి చెరువు, చెక్‌డ్యాంలు నిండితే రెండో పంటనూ తీస్తున్నారు. బొజ్జిరావు కృషిని గుర్తించిన ప్రభుత్వం ఇక్కడ 250 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఆయన పేరుతో ఒక కుంటను నిర్మించింది. మచ్చకంట చెరువు, మైసమ్మకుంటలతో పాటు రెం డు చెక్ డ్యాంలను నిర్మించింది. ఇక్కడి రైతుల పట్టుదలను గుర్తించి దాన్ ఫౌండేషన్ సంస్థ వారు గ్రామాన్ని దత్తత తీసుకుని స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టారు. విస్తర్ల తయారీలో మహిళలకు తర్ఫీదు నిచ్చారు. సాగులో బ్యాంకర్లు కావాల్సినంత రుణం ఇస్తూ సహకరించారు. అయితే రుణాలను తిరిగి చెల్లించడంలో ఇక్కడి రైతులు చూపుతున్న శ్రద్ధ అధికారుల్లో విశ్వాసాన్ని పెంచింది. అయిదు రైతు క్లబ్‌లను ఏర్పాటు చేసి వ్యవసాయ రంగంలో మరింతగా ప్రోత్సహిస్తున్నారు.

బొజ్జిరావు స్ఫూర్తితో...

కుమరం బాలకృష్ణ, ఉప సర్పంచ్, గుండాల



గ్రామ యువకుడు బొజ్జిరావు చూపిన మార్గంలో రాళ్ల భూముల్లో అడుగు మందం మట్టి పోసి మంచి పంటలు పండిస్తున్నాం. ఎకరాకు 35 నుంచి 40 బస్తాల వరి ధాన్యం పండిస్తున్నాం. పత్తి పంట కూడా వే స్తున్నాం. చెరువు నీటిని వాడుకుని మక్క పంట వేస్తున్నాం. ఈ భూముల్లో రబీలో కంది, పెసర, జొన్న పంటలు వేసుకుంటున్నాం. బొజ్జిరావు ఈ ఆలోచన చేయక ముందు భూములున్నా బీళ్లుగా ఉండేవి. ఏడాదంతా కష్టపడినా కడుపు నిండేది కాదు. ఇప్పుడు బాగా పంటలు పండుతున్నాయి.

అన్నానికి ఢోకా లేదు...

జంగు, గ్రామస్థుడు



మునుపు మా ఇంటికి ఎవరన్న చుట్టాలు వస్తే భయపడే వాళ్లం. వారికి ఒక పూట తిండి పెట్టే శక్తి మాకు ఉండేది కాదు. భూములున్నా పంటలు పండేవి కావు. భూమంతా రాళ్లతో నిండి ఉండేది. బొజ్జిరావు మాకు అన్నం పెట్టిండు. రాళ్ల భూముల్లో ఎలా పంటలు పండించాలో చూపించాడు. మా ఎడ్లబండ్లతో వేరే చోటు నుంచి మంచి మట్టి తెచ్చి పొలంలో పోసుకుని చెరువు నీటితో వరిపంట బాగా పండిస్తున్నాం. ఇంట్లో అందరికీ పని దొరుకుతుంది.

‘సీపీఎస్ రద్దు కోసం పోరాటం’

కాగజ్‌నగర్ టౌన్ : సీపీఎస్ రద్దు కోసం పోరాటం చేయనున్నట్టు టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానం వల్ల అపార నష్టం ఉందన్నారు. సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు తమ సంఘం ఆధ్వర్యంలో దశల వారిగా పోరాటం చేస్తామన్నారు. వచ్చే నెల 1న సాముహిక సెలవులు పెట్టి దీక్షకు పూర్తి మద్దతు పలుకుతామన్నారు. టీయూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు చొక్కారావు మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయులను ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పరిగణిస్తూ ప్రభుత్వ, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు ఉమ్మడి సీనియార్టితో వెంటనే జూనియర్ లెక్చరర్లుగా, డిప్యూటీ ఈవో, డైట్ లెక్చరర్లుగా ప్రమోషన్లుగా కల్పించాలన్నారు. టీయూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ స భ్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ వెంటనే డీఎస్సీ ప్రకటించి ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేసి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో కాగజ్‌నగర్ మండల టీయూటీఎఫ్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జె.లక్ష్మయ్య, ఎం.కిరణ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఐబీ కృష్ణచంద్, సునిల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వప్రసాద్

ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుకు గడువు పొడిగింపు

ఆసిఫాబాద్ : జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం (ఎస్సీ కార్పొరేషన్) రుణాల దరఖాస్తు తేదీని పొడిగించినట్లు ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారిణి సునీత తెలిపారు. ఈ నెల 31తో చివరి తేదీ ఉండడంతో ఈ తేదీని ప్రభుత్వం మరో 15 రోజులు పొడిగించిందన్నారు. ఆగస్టు 15 వరకు పూర్తిచేసిన దరఖాస్తులను అందజేయాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

తెలంగాణ జాగృతి విభాగాల కన్వీనర్ల ఎన్నిక

కాగజ్‌నగర్ : కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ తెలంగాణ జాగృతి వివిధ విభాగాల కన్వీనర్లుగా ఎన్నుకున్నట్టు జిల్లా కన్వీనర్ పర్సచంద్రశేఖర్, అధికార ప్రతినిధి దాసరి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మహిళా కో-కన్వీనర్‌గా దుర్గం కళావతి, జిల్లా యూత్ విభాగం కో-కన్వీనర్‌గా అయిల్ల శంకర్, జిల్లా విద్యార్థి విభాగం కో-కన్వీనర్ గుడ్ పవర్ ధన్‌రాజ్, జిల్లా రైతు విభాగం కన్వీనర్‌గా బాలాజీ, జిల్లా సాహిత విభాగం కన్వీనర్‌గా శ్రీరామోజు లక్ష్మీరాజయ్యను, ఆరోగ్య విభాగం కన్వీనర్‌గా ఆర్ విద్యాసాగర్‌ను ఎన్నుకున్నట్టు తెలిపారు.

వినికిడి యంత్రం పంపిణీ

ఆసిఫాబాద్ : జిల్లా కేంద్రంలోని డీడబ్ల్యూవో కార్యాలయంలో తిర్యాణి మండలానికి చెందిన దివ్యాంగుడు సాయికుమార్‌కు డీడబ్ల్యూఓ సావిత్రి వినికిడి యంత్రాన్ని అందేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకుంటే వారికి పరికరాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్, ఈఓ కవిత పాల్గొన్నారు.


వినికిడి యంత్రం పంపిణీ చేస్తున్న డీడబ్ల్యూవో

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జేసీ అశోక్‌కుమార్

ఆసిఫాబాద్ : ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జేసీ ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అధికారులు ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లాలోని 15 మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి జేసీ ఫిర్యాదులను స్వీకరించారు. ఆసిఫాబాద్ మండలంలోని పర్శనంబాల యూపీఎస్ పాఠశాలలో విద్యుత్ సౌకర్యం లేనందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేయాలని షెండె హేమంత్ వినతి పత్రాన్ని అందజేశారు. ఆసిఫాబాద్ జన్కాపూర్‌కు చెందిన రజిత బీసీ కార్పొరేషన్ కింద రుణాన్ని మంజూరు చేయాలని, కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టులో భూమి కోల్పోయిందని తనకు నష్ట పరిహారం చెల్లించాలని సిడాం శకుంతలబాయి వినతి పత్రాన్ని అందజేశారు. వాంకిడి మండలం లక్ష్మిపూర్‌కు చెందిన రాథోడ్ నాందేవ్ సదరమ్ క్యాంపుకు వెళ్లినా తనకు ధృవీకరణ పత్రం ఇప్పటికీ రాలేదని వెంటనే ఇప్పించాలని విన్నవించాడు. వాంకిడి మండలం ఖమానకు చెందిన పెందూర్ బిక్కు సర్వే నెం.96(బి)లోని తమ మూడు ఎకరాల భూమిని వేరొక్కరు అక్రమంగా సాగు చేస్తున్నారని వెంటనే అతనిపై చర్య తీసుకుని న్యాయం చేయాలని విన్నవించారు. ఆసిఫాబాద్ మండలం మానిక్‌గూడ గ్రామానికి చెందిన వెంకటేష్ అడ ప్రాజెక్టులో ముంపునకు గురైన తమకు నేటికీ ఇళ్ల స్థలాలు కేటాయించలేదని విన్నవించారు. కెరమెరి, ఆసిఫాబాద్, తిర్యాణి, బెజ్జూరు, సిర్పూర్(టి), దహెగాం, జైనూర్ మండలాల నుంచి అటవీ హక్కు పత్రాలు ఇవ్వాలని గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి వినతులు సమర్పించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ శంకర్, సీపీఓ కృష్ణయ్య, డీఎఫ్ఓ లక్ష్మణ్ రంజిత్‌నాయక్, ఎస్డీసీ రాథోడ్ రమేశ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు


కలెక్టరేట్‌లో బారులు తీరిన అర్జీదారులు

హెచ్‌ఎంను తొలగించాలి

- బొజ్జిరావు, నిశాని, కెరమెరి



కెరమెరి మండలం నిశాని గ్రామం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న హెచ్‌ఎం విధులకు సక్రమంగా రావడంలేదు. దీంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. విధులకు గైర్హాజరవుతున్న హెచ్‌ఎంను తొలగించి ఆయన స్థానంలో కొత్తవారిని నియమించాలి.


ఉద్యమకారులను ఆదుకోవాలి

రాహుఫ్, ఆసిఫాబాద్



1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించిన తమను ప్రభుత్వం ఆదుకోవాలి. ఆసిఫాబాద్ ప్రాంతంలో సుమారు 30 మంది ఉద్యమంలో పాల్గొని నెల రోజుల పాటు జైలులో ఉన్నారు. ప్రభుత్వం తమకు ఐదు లక్షల పారితోషికం అందజేసి డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేయాలి.

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinepolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

రాధికా - వరంగల్
నర్తకి ఎ/సి - ఖమ్మం
రాజా డీలక్స్ - కరీంనగర్
అశోకా - నిజామాబాద్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
తేజా మ్యాక్స్ - సూర్యాపేట్
కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ
శ్రీనివాస - సిద్దిపేట
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinepolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి నారాయణగూడ
సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట
ASIAN LAXMI KALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం
సాయిరంగా ఎ/సి - మియాపూర్
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
శ్రీరామా ఎ/సి - బహదుర్‌పురం
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
భుజంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు
శారాదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా
శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కుర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్‌పూర్
సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
మరియు మీ అభిమాన థియేటర్లలో

RK Media - 7799777904

SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR 10.05,12.55,4.10,7.25,10.40
PVR 10.00,1.05,7.20,11.00
PVR 10.30,1.05,4.10,7.25,10.40
PVR 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
AMEERPET 10.00,1.20,7.30,10.40
SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
ఎ/సి - 10.00,1.10,7.40,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00,6.00
MULTIPLEX 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
బ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహుదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC కృష్ణ కళామందిర్ - జనగాం | SVC శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం Dolby Atmos Sound System

వరంగల్

జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మరిపెడ
లక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం

పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మీనరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్

సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్

దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - భైంసా

మెదక్

గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ - జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి

శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంత - చేవెళ్ళ

రాయచూర్

పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన **2వ వారం**



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
PRASADS 10.15,11.15,2.00,4.30,5.00,7.45,10.15
PVR ఇన్ఆర్బిట్ - మాదాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.00,4.00,7.25,11.00
PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00
PVR ఫోరం - కూకట్‌పల్లి 10.25,11.30,1.30,4.35,7.00,7.40,10.45
Cinemax ఎ/సి -అమీర్‌పేట్ 10.30,1.20,7.10,10.10
Cinemax శామీర్‌పేట్ ఎ/సి -11.00,2.00,7.40
Cinépolis కూకట్‌పల్లి - 10.45,1.45,4.45,7.45,10.45
Cinépolis మల్కాజ్‌గిరి - 10.45,1.45,4.45,7.50,9.50,10.55
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
Cinépolis అత్తాపూర్ - 11.00,1.20,4.40,7.20,10.45
TIVOLI సికింద్రాబాద్ - 11.00,1.50,4.40,7.30,10.30
Cine Planet కొంపల్లి - 10.40,1.35,4.20,7.40,10.35
దిల్‌సుఖ్‌నగర్ - 10.30,1.30,4.30,7.30,10.40
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.20,7.30,10.20
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,6.00,9.15
INOX బంజారాహిల్స్ - 10.00,1.50,4.25,7.40,10.00
INOX కాచిగూడ - 10.25,1.20,4.20,7.20,10.20
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.40,1.30,4.30,7.35,10.40
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN RADHIKA రాధికా - కాప్రా 10.40,1.40,4.30,7.35,10.30
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.15,2.30,6.15,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 11.00,1.45,4.30,7.15,10.15
ASIAN షెహన్ షా - చింతల్ - 11.30,2.15,9.15
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ 10.40,1.40,4.40,7.40,10.40
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40,1.35,4.30,7.35,10.30
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:
హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
శ్రీసాయిపూజా 70 ఎంఎం ఎ/సి - సూరారం
శివరంజిని డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్
ఇస్నాపూర్ డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్

SVC **ప్రతిమ** ఎ/సి - కరీంనగర్ | SVC **దేవి** 70 ఎ/సి - జనగాం | SVC **రామకృష్ణ** ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ నేతల అరెస్ట్

● సిరిసిల్ల తరలివెళ్లకుండా ముందస్తుగా అదుపులోకి..

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల) : సిరిసిల్ల సభకు తరలివెళ్లకుండా జిల్లాలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. మంచిర్యాల, శ్రీరాంపూర్, సీసీసీ, బెల్లంపల్లి, మందమర్రి, కాసిపేట, లక్షెట్టిపేట, జన్నారం తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టయినవారిలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సంజీవరావు, బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు చిలుముల శంకర్, మంచిర్యాలలో బుద్దార్థి రాంచందర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వంగల దయానంద్, చిట్ల సత్యనారాయణరెడ్డి, కోల్‌బెల్ట్ ప్రాంతంలో జీ వెంకటరమణ, సుంకి సత్యం, సతీష్, స్వామి తదితరులు ఉన్నారు. సుమారు వంద మందికి పైగా కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

డిప్యూటీ ఈఓ చారికి ఘన సన్మానం

మంచిర్యాల టౌన్: పదవీ విరమణ పొందుతున్న మంచిర్యాల ఉప విద్యాధికారి పీఏ వెంకట నరసింహాచారిని సోమవారం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా చారి అందించిన సేవలను వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కాగా చారిని సన్మానించిన వారిలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయులు గుండేటి యోగేశ్వర్, డి శ్రీనివాస్, నవీన్‌బాబు, శ్రీనివాసస్వామి, వెంకటరమణ, ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

జైపూర్: మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి ఉప విద్యాధికారిగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పీవీఎన్ చారిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సోమవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా జైపూర్ మండలంలోని ముదిగుంట పాఠశాల ఆవరణలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ముక్క రమేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ముదిగుంట స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా, మండల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

కుంటాల జలపాతం అభివృద్ధికి కృషి

● సిద్దిపేట ఎమ్మెల్సీ ఫారుఖ్‌హుస్సేన్



జలపాతాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్సీ ఫారుఖ్‌హుస్సేన్

నేరడిగొండ : తెలంగాణ నయగరా కుంటాల జలపాతం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని సిద్దిపేట ఎమ్మెల్సీ ఫారుఖ్‌హుస్సేన్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లాలోని కుంటాలజలపాతాన్ని ఆయన తిలకించారు. సహజ సిద్ధంగా ఏర్పడ్డ ఈ జలపాతాన్ని ఎంత చూసినా తనివి తీరదన్నారు. నేను ఊహించిన దానికంటే ఎక్కువ అందమైన జలపాతం, చుట్టూ అడవిని తనివితీరా చూస్తే రోగాలు కూడా నయమవుతాయన్నారు. 60-70 సంవత్సరాలు ఆంధ్రా పాలకులు పాలించినా ఈ జలపాతాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తుండగా, రూ. 12 కోట్ల వ్యయంతో రహదారి మంజూరుతో పాటు పర్యాటక శాఖ రిసార్ట్ మంజూరుకు కృషి చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన బాల్య స్నేహితుడని, ఆయన దృష్టికి కుంటాల జలపాతం సమస్యలు తీసుకెళ్లి అభివృద్ధి కోసం మరిన్ని నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి కూడా పర్యాటకులు వస్తున్నందున జలపాతం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆయన వెంట ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు పాకాల రాంచందర్, సిద్దిపేట మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు సికిందర్, నాయకులు ఆకుల కిష్టయ్య, బుచ్చన్న, కాశీనాథ్, ఎఫ్ఆర్‌వోలు గులాబ్‌సింగ్, హిదాయత్ ఆలీ, హెడ్‌కానిస్టేబుల్ కాత్లె రమేష్, ఎఫ్‌బీవో రాజు, పీసీ విఠల్ ఉన్నారు.



ప్యాడ్ పక్కన వేలాడదీసిన సీసా

సీస గంటతో పక్షులు హుష్...

మొక్కజొన్న చేనులోకి పక్షుల రాకను అడ్డుకునేందుకు ఓ రైతు చేసిన ప్రయోగమిది. కర్రకు సీసాను, ప్యాడ్‌కు బండరాయిని కట్టాడు. గాలికి ప్యాడ్ ఊగినప్పుడుల్లా సీసాకు రాయి తగిలి, విచిత్రమైన శబ్దం వస్తున్నది. దీంతో పంట చేనుపై పక్షులు వాలడం లేదు. చెన్నూర్ ముఖద్వారంలో జగ్దల్‌పూర్ రహదారి పక్కన ఇది 'ఆంధ్రజ్యోతి' కంటపడింది.

– ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్, మంచిర్యాల

పొలాల్లో వెరీ 'వరీ' బిజీ!

- బోరుబావుల కింద ఊపందుకున్న నాట్లు
- పనుల్లో నిమగ్నమైన అన్నదాతలు

వానలు ముఖం చాటేసినా రైతన్న మాత్రం వెనక్కి తగ్గడం లేదు. వరుణ దేవుడిపై భారం వేస్తూ ఆశల సాగుకు సిద్ధమయ్యాడు. దండేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బోర్లు, వ్యవసాయ బావుల కింద వరి నాట్లు వేస్తున్నారు. దున్నడం, ఒడ్లు చెక్కడం, ఒడ్లు పెట్టడం, నారు పీకడం, నాటువేయడం లాంటి పనుల్లో బిజీగా గడుపుతున్నారు. నాట్లు ముమ్మరంగా సాగుతున్నా, ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోతే చి'వరి'కి ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందోనని లోలోపల ఆందోళన చెందుతున్నారు. – దండేపల్లి



మెకాసిగూడ గ్రామ శివారులో నాటేస్తున్న మహిళలు



నాగసముద్రం శివారులో గొర్రుకొడుతున్న రైతు



దండేపల్లి శివారులో ట్రాక్టర్‌తో జాంబు కొడుతూ..



మామిడిపల్లిలో పొలం గట్టుపై వరినారుతో మహిళలు



ఎడ్ల బండిపై పొలానికి పైపులు తీసుకువస్తున్న రైతు

వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట



ఆసిఫాబాద్‌లో కప్పతల్లి ఆట ఆడుతున్న వ్యాపారులు

ఆసిఫాబాద్ : పదిహేను రోజులుగా వర్షాలు ముఖం చాటేయడంతో వేసిన పంటలు ఎండి పోయే పరిస్థితి నెలకొందని, వర్షాలు కురవాలని సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలో ఫర్టిలైజర్ దుకాణాల వ్యాపారులు కప్పతల్లి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా కర్రకు కప్పను కట్టి ప్రదర్శన చేపట్టారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కప్పతల్లి ఆటతో ఊరేగింపు చేపట్టారు. వర్షాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, కప్పతల్లి ఆడితే వర్షాలు కురుస్తాయన్న నమ్మకంతో కప్పతల్లి ఆట ఆడినట్లు వ్యాపారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు తాటిపెల్లి శ్రీను, పుల్లూరి శ్రీనివాస్, దిలీప్, సాయిని సంతోష్, ఆశిష్, ఫీల్డ్ సిబ్బంది సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షాల కోసం ప్రత్యేక పూజలు

రెబ్బెన : రెబ్బెన మండలం తక్కల్లపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని రోళ్లపాడు గ్రామంలో సోమవారం వర్షాలు కురవాలని నీల వరుడు దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరు బాజాబజంత్రీలతో దేవున్ని వర్షాల కోసం కొలిచారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 15 రోజులుగా వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోయో పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇప్పటికైనా వర్షాలు కురిసినట్లైతే పంటలు పండే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు చిన్నయ్య, గ్రామ పెద్దలు గుండయ్య, మల్లయ్య, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.